



PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 203, పేజీలు - 08
మంగళవారం, జనవరి 6, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# వందల కోట్ల ప్రభుత్వ భూమిపై 'నకిలీ' పంజా






**(స్వాతంత్ర సమరయోధుడి పేరుతో భారీ కుంభకోణం!)**

**(చనిపోయిన వ్యక్తిని స్వాతంత్ర సమరయోధుడిగా సృష్టించి 10 ఎకరాల సర్కారు భూమి కబ్జా.)**

- 1987 నాటి పహానీ రికార్డులు తారుమారు.. అక్రమంగా చేరిన పేర్లు
- ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణం.. అమాయక కొనుగోలుదారులే లక్ష్యం
- సర్కారు స్థలాన్ని తాకట్టు పెట్టి కోట్ల రూపాయల రుణాలు పొందిన వైనం
- కేంద్ర జాబితాలో లేని పేరు.. కలెక్టర్ విచారణలో ఫోర్జరీ అని తేల్చిన రెవెన్యూ అధికారులు
- ఎఫ్ ఐ ఆర్ నమోదు మూడేళ్లవుతున్నా మందకొడిగానే విచారణ.. అధికారుల తీరుపై అనుమానాలు
- రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విలువైన ప్రభుత్వ భూమిని కాజేయడానికి భూబకాసురులు వేసిన స్కెచ్ ఇప్పుడు సంచలనంగా మారింది. చనిపోయిన వ్యక్తిని ః స్వాతంత్ర సమరయోధుడిగాః సృష్టించి, పాత రికార్డులను ఫోర్జరీ చేసి, వందల కోట్ల విలువైన 10 ఎకరాల సర్కారు భూమిని కబ్జా చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. ఇందులో రియల్టర్లు, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు తవ్విన లోతు చూసి రెవెన్యూ అధికారులు సైతం విస్మయానికి గురవుతున్నారు.

### అసలేం జరిగింది.?

ఉప్పల్ మండలం, నాగోల్ బండ్లగూడ పరిధిలోని సర్వే నంబర్ 36/5 లో ఉన్న సుమారు 10 ఎకరాల భూమిపై కొందరు భూ కబ్జాదారుల కన్ను పడింది. 1987 నాటి పహానీ రికార్డుల్లో రాచకొండ కనకయ్య అనే వ్యక్తి పేరును అక్రమంగా చేర్చారు. కనకయ్యకు ప్రభుత్వం ః స్వాతంత్ర సమరయోధుడిః కోటాలో ఈ భూమిని కేటాయించినట్లు నకిలీ పత్రాలు సృష్టించారు.

కనకయ్య బతికి ఉన్నప్పుడే వేజెండ్ల శివ ప్రసాద్ (తండ్రి: వి. రామయ్య, హయత్ నగర్) అనే వ్యక్తికి ః వీలునామాః రాసిచ్చినట్లు మరో దొంగ డాక్యుమెంట్ సృష్టించారు. దీని ఆధారంగా వందల కోట్ల విలువైన ఈ భూమిని వివిధ అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా చేతులు మార్చారు.

### రంగంలోకి రియల్టర్లు.. అమాయక ప్రజలే బలి!

ఈ అక్రమ భూమిని డి. భాస్కర్ రెడ్డి అనే రియల్టర్ తన ఆధీనంలోకి తీసుకుని, అక్కడ భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. ఆకర్షణీయమైన బ్రోచర్లతో రంగుల లోకాన్ని చూపిస్తూ, అది ప్రభుత్వ భూమి అని తెలియని అమాయక ప్రజలకు ఫ్లాట్లను విక్రయించారు. అంతేకాదు, ప్రభుత్వ స్థలాన్ని తాకట్టు పెట్టి జాతీయ మరియు ప్రైవేట్ బ్యాంకుల నుండి కోట్ల రూపాయల రుణాలు కూడా పొందడం గమనార్హం.

### విచారణలో తేలిన నగ్న సత్యాలు:

సామాజిక కార్యకర్త బాబా గౌడ్ ఫిర్యాదుతో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ విచారణలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి:

– ఆర్డీవో కీసర (బి/577/2025), ఉప్పల్ తహసిల్దార్(బి /724/2025)నివేదికల ప్రకారం.. రాచకొండ కనకయ్యకు భూమి కేటాయించినట్లు ఎక్కడా రికార్డులు లేవు.

– కేంద్ర ప్రభుత్వ స్వాతంత్ర సమరయోధుల జాబితాలో కూడా ఇతని పేరు లేదు.

– రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, హోమ్ అఫైర్స్ విచారణలో కూడా ఇది పూర్తిగా ఫోర్జరీ అని తేలిపోయింది. ( లేఖ నెంబర్ ఈ2/364/2025, తేది 22- 11- 2025 ,లేఖ నెంబర్ 32259/2025, తేదీ 30-12- 2025)

### కోర్టు ఆదేశంతో ఎఫ్ ఐ ఆర్ నమోదు.. కానీ దర్యాప్తు ఎక్కడ?

ఈ భారీ కుంభకోణంపై పోషం శంకర్ గౌడ్ అనే వ్యక్తి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు మొదట స్పందించలేదు. దీనితో ఆయన రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు 12-11-2022న ఎఫ్ఐఆర్ (నెంబర్: 1821/2022) నమోదైంది. సెక్షన్లు: 409, 420, 447, 468, 471, 481, 120బి ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ కింద కేసులు నమోదయ్యాయి. అయితే, కేసు నమోదై మూడేళ్లు గడుస్తున్నా దర్యాప్తులో పురోగతి లేకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదుదారుడైన శంకర్ గౌడ్ మౌనం వహించేలా ఒత్తిళ్లు తెచ్చారని, కేసుకు సంబంధించిన కీలక పత్రాలు కూడా మాయమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి.

### ప్రశ్నార్థకంగా అధికారుల తీరు!

వందల కోట్ల ప్రభుత్వ భూమి కళ్లముందే కబ్జా అవుతున్నా, కోర్టు ఆదేశించినా పోలీసులు ఎందుకు వెనుకాడుతున్నారు.? తెరవెనుక ఉన్న ఆ అదృశ్య శక్తులు ఎవరు.? ఈ కుంభకోణంలో అధికారుల హస్తం ఉందా.? అన్న ప్రశ్నలు ఇప్పుడు సర్వత్ర వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ఉన్న రెవెన్యూ, పోలీస్ శాఖలు తక్షణమే స్పందించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యక్తిగా వెళ్లి.. శక్తిగా తిరిగొస్తా

- తెలంగాణ జాగృతి త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరిస్తుందన్న కవిత
- వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తామని వెల్లడి
- తనది ఆస్తుల పంచాయితీ కాదని, ఆత్మగౌరవ పంచాయితీ అన్న కవిత



2లో..

## కూర్చొని మాట్లాడి తేల్చుకోండి

**- తెలుగు రాష్ట్రాల నీటి పంచాయితీపై సుప్రీం కీలక వ్యాఖ్యలు**

- తెలుగు రాష్ట్రాల్లో నీటి పంచాయితీ
- సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వ మంత్రం
- పోలవరం- నల్లమల ప్రాజెక్టుపై కీలక మలుపు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దశాబ్దాలుగా సాగుతున్న తెలుగు రాష్ట్రాల జల జగడం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం గడప తట్టింది. పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకున్న వివాదం సోమవారం సుప్రీంకోర్టులో విచారణ రసవత్తరంగా సాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం అనే కొత్త మార్గాన్ని సూచించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు రాష్ట్రాల వాదనలు విన్న న్యాయస్థానం, కేవలం న్యాయపరమైన పోరాటాల కంటే పరస్పర చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే శ్రేయస్కరమని

2లో..

## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

**- జల వివాదాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

- రెండు రాష్ట్రాలు జలవనరులు సమర్థంగా వాడుకోవాలి
- తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబు
- కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ




అమరావతి (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారు.

2లో..

## సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

- అసెంబ్లీ సెక్రటరీకి ఫిర్యాదు అందజేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సోమవారం రోజున అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతిని కలిశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డిపై అధికార ఉల్లంఘన,

2లో..

## కాలుష్యంపై భారత్ యుద్ధం

- రంగంలోకి 'సముద్ర ప్రతాప్'




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సముద్రంలో కాలుష్య నియంత్రణకు పూర్తిస్థాయి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తొలిసారిగా ఓ నౌకను భారత్ రంగంలోకి దింపింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ నౌక సముద్ర ప్రతాప్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ప్రారంభించారు. ఇది భారత స్వయం సమృద్ధి, నౌకా నిర్మాణ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మించిన ఈ నౌక సముద్రంలో కాలుష్యాన్ని నియంత్రించడం,

2లో..

## అసెంబ్లీలో మేడారం జాతర సందడి

- సీఎం, మంత్రులకు ఆహ్వాన పత్రికలు
- జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర
- ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రంగం సిద్ధమైంది. తెలంగాణలోని

2లో..

## మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

- గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన సీఎం చంద్రబాబు
- రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య
- తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పారని కొనియాడిన సీఎం




అమరావతి (ప్రశ్న న్యూస్) మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు

2లో..

ప్రజాప్రశ్న



# వ్యక్తిగా వెళ్లి.. శక్తిగా తిరిగొస్తా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కీలక ప్రకటన చేశారు. తన సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరిస్తుందని, అందరూ తనను ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శాసనమండలిలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారబోతోందని, రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామని ప్రకటించారు. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ‹వ్యక్తిగా సభ నుంచి వెళుతున్నా.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తా› అని కవిత ప్రతిజ్ఞ చేశారు. ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వేదిక రాబోతుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల కోసం తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. ‹అవమాన భారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుంది› అని ఆమె పేర్కొన్నారు. సభ నుంచి బయటకు వచ్చాక కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారుల కోసం, వారి ఆశయాల కోసం తెలంగాణ జాగృతి పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానిస్తున్నానని ఆమె అన్నారు. అవినీతి, రైతుల మీద కేసులు, బీఆర్ఎస్ సొంత నాయకులపై కేసులు, ఇంకా మరెన్నో బీఆర్ఎస్‌లో జరిగిన అక్రమాల గురించి తాను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. ఈరోజు కుట్రదారులు, తెలంగాణ ద్రోహులు గెలిచారని మండిపడ్డారు.

కానీ బీఆర్ఎస్ కోసం కడుపు కట్టుకుని పని చేసిన ఏ నాయకుడు ఉండలేకపోయారని అన్నారు. తాను ఊరుకునే వ్యక్తిని కాదని, కొట్లాడే ఆడబిడ్డనని అన్నారు. నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని నేడు కాంగ్రెస్ కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు. అందుకే తెలంగాణలో ఒక రాజకీయ వేదిక అవసరమని, తెలంగాణ జాగృతి ఆ ఖాళీని పూర్తి చేస్తుందని అన్నారు. ఒక ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించమని ఆమె కోరారు.

ఎప్పుడైనా కొత్త రాజకీయ శక్తి వస్తున్నప్పుడు ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సహజమే అన్నారు. తాను బీఆర్ఎస్‌లో వాటాలు కుదరక బయటకు వచ్చానని కాంగ్రెస్ అంటోందని, తనతో కాంగ్రెస్ మాట్లాడుతోందని బీఆర్ఎస్ చెబుతోందని, కానీ ఆ వాదనల్లో వాస్తవం లేదని అన్నారు. తనకు దైవభీతి ఎక్కువ అని, లక్ష్మనరసింహస్వామి మీద ప్రమాణం చేసి చెబుతున్నానని, తనది ఆస్తుల పంచాయితీ కాదని, రాజకీయ పంచాయితీ అని అన్నారు. తాను బీసీల గురించి, అవినీతి గురించి మాట్లాడానని గుర్తు చేశారు. మండలి ఛైర్మన్ తన రాజీనామాను ఆమోదిస్తే ప్రజల కోసం పూర్తిగా పోరాడతానని అన్నారు.

# కూర్చొని మాట్లాడి తేల్చుకోండి

అభిప్రాయపడింది.

**- తెలంగాణ వాదన: మా వాటాకు గండి పడుతుంది.**

తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తన వాదనలను బలంగా వినిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరద జలాల వినియోగం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విభజన తర్వాత ఏర్పడిన కొత్త రాష్ట్రంగా తెలంగాణకు తన నీటి అవసరాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టును చేపడుతోంది. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. అంతే కాకుండా ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని, లేని పక్షంలో తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన మధ్యంతర ఉపశమనాన్ని కోరారు.

**- ఆంధ్రప్రదేశ్ కౌంటర్‌బీ మా భూభాగంలో ప్లాన్ చేసుకుంటే తప్పేంటీ.?**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి గట్టిగా బదులిచ్చారు. ఈ ప్రాజెక్టు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని, ఇది జాతీయ ప్రాజెక్టు కాదని, కేవలం రాష్ట్ర అవసరాల కోసం చేస్తున్న ప్లానింగ్ మాత్రమేనని ఏపీ వాదించింది. తెలంగాణ కూడా గోదావరిపై వేర్వేరు ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏపీ తరపున మరో న్యాయవాది జగదీప్ గుప్తా కోర్టుకు వివరించారు.

**- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు- మూడు పరిష్కార మార్గాలు**

ఇరు పక్షల వాదనలు విన్న జస్టిస్ సూర్యాకాంత్ కొన్ని కీలకమైన ప్రశ్నలు అడిగారు. ప్రాజెక్టు ఇంకా ప్లానింగ్ దశలోనే ఉన్నప్పుడు అభ్యంతరాలు ఎందుకు, ఒక వేళ ప్లానింగ్ డాక్యుమెంటేషన్ విఫలమైతే ఏపీ నిధులే వృథ అవుతాయి కదా, అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నిర్మించే సమయంలో పరివాహక ప్రాంత రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం అవసరమని సీజేఐ సూచించారు.

**- సుప్రీంకోర్టు మూడు ప్రధాన పరిష్కారాలను ఇరు రాష్ట్రాల ముందు ఉంచింది**

– సివిల్ సూట్ ఫైల్ : సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ద్వారా రావాలని సూచించింది.
– కేంద్ర కమిటీకి అధికారాలు : ఇప్పటికే కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీకి తెలంగాణ అభ్యంతరాలను పరిశీలించే అధికారం ఇవ్వడం. అవసరమైతే ప్రాజెక్టును నిలిపి వేసే నిర్ణయాధికారాన్ని కూడా ఆ కమిటీకి అప్పగించడం

**- మధ్యవర్తిత్వం: ఇరు రాష్ట్రాలు కూర్చొని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం**

జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి న్యాయపరిధి ఉంటుందని గుర్తు చేస్తూ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం వెతకాలని సీజేఐ కోరారు. అయితే సుప్రీంకోర్టు సూచించిన ఈ ప్రతిపాదనలపై తమ నిర్ణయాన్ని తెలియజేయడానికి తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది.

# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన, రెండు రాష్ట్రాల మధ్య ఉండాల్సిన బంధం మ, భవిష్యత్తు లక్ష్యలపై కీలక ప్రసంగం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు, విభజన సమస్యల కంటే సయోధ్యే ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షంచారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కాళేశ్వరం కట్టినా నేను ఏనాడూ అభ్యంతరం చెప్పలేదు. గోదావరి జలాలను తెలంగాణ వాడుకుంటే తెలుగు ప్రజలకే మేలు జరుగుతుందని భావించాను అని ఆయన పేర్కొన్నారు. నీటి వినియోగం విషయంలో రాష్ట్రాల మధ్య గొడవలు కాకుండా, వనరులను సమర్థవంతంగా వాడుకోవాలన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. జల వనరుల విషయంలో నదుల అనుసంధానం జరగాల్సి ఉందన్నారు. గంగా – కావేరి నదుల అనుసంధానం జరగాలని, తద్వారా దేశమంతా సస్యశ్యామలం కావాలని చంద్రబాబు కోరారు. తెలుగు రాష్ట్రాలు నీటి గొడవల్లో చిక్కుకోకుండా, పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తెలుగు ప్రజలు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అగ్రగామిగా ఉండాలన్నదే తన తపన అని ఆయన అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే తెలుగు జాతి అత్యంత శక్తివంతమైన జాతిగా ఎదగాలి. విద్వేషాలతో సమయాన్ని వృథ చేసుకోకుండా, సమైక్యతతో అభివృద్ధి పథంలో పయనిద్దామని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఉండాల్సింది సయోధ్యే కానీ విద్వేషాలు కాదు. జల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి. అభివృద్ధిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోటీ పడాలి తప్ప, ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకోకూడదని చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పినట్లయింది.

కృష్ణా జలాల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను చంద్రబాబుకు ర్తిస్ట్ చేస్తేనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగ్టిషన్ ఆగిపోయిందని ప్రకటించారు. అదే సమయంలో ఒక్క చుక్క కూడా ఏపీ వాడుకోకుండా చూస్తామని సవాల్ చేశారు. దీంతో రాజకీయ దుమారం రేగింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జగన్ హయాంలోనే ఆగిపోయిందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటన ఇచ్చింది.

ముఖ్యమంత్రి మాత్రం ఈ అంశంపై నేరుగా స్పందించలేదు. రెండు రాష్ట్రాలు వనరుల్ని సమర్థంగా వాడుకోవాలన్నదే తన అభిమతమని ఆయన చెబుతున్నారు. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయడంలేదు. గోదావరిపై కొత్త ప్రాజెక్టులు కట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం కడుతున్న ప్రాజెక్టులపై తెలంగాణ నేతలు, రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత వస్తోంది. ఏపీ జల దోపిడీ చేస్తోందని ఆరోపిస్తోంది. దీంతో ఈ జల వివాదం అంతకంతూ పెరిగి పెద్దదవుతోంది.

# కాలుష్యంపై భారత్ యుద్ధం

అగ్నిప్రమాదాల నివారణ, సముద్ర భద్రత, పర్యావరణ పరిరక్షణలో దేశ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. అంతేకాదు, ప్రాదేశిక జలాలు, తీరప్రాంత గస్తీ, సుదూర నిఘా కార్యకలాపాలను బలపరుస్తుంది. 60 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో నిర్మించిన సముద్ర ప్రతాప్ భారత కోస్ట్ గార్డ్ నౌకాదళంలో అతిపెద్ద నౌక. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మిస్తున్న రెండు కాలుష్య నియంత్రణ నౌకలలో ఇది మొదటిది. ఈ నౌక పరిణితి చెందిన భారత రక్షణ పారిశ్రామిక వ్యవస్థకు నిదర్శనమని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సముద్ర ప్రతాప్, భారతీయ నౌకా నిర్మాణ సంస్థలు ఆధునిక, సరళమైన, సాంకేతికతతో కూడిన విధానాన్ని అవలంబిస్తున్నాయనేది వివరించింది. యుద్ధనౌకలలో స్వదేశీ సాంకేతికత శాతాన్ని దాదాపు 90 శాతానికి పెంచడానికి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ‘ప్రధానంగా కాలుష్య నియంత్రణ కోసం రూపొందించినప్పటికీ ఈ నౌక ఒకే వేదికపై బహుళ సామర్థ్యాలను కలిగి ఉంది, ఇది తీరప్రాంత గస్తీ, సముద్ర భద్రతా కార్యకలాపాలకు కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది’ అని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ‘కాలుష్య నియంత్రణ, రెస్క్యూ, భద్రత వంటి భారత కోస్ట్ గార్డ్ బహుముఖ పాత్ర సముద్రంలో భారత ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఎవరైనా దుస్సాహసం చేస్తే ధైర్యంగా, తగిన ప్రతిస్పందన ఉంటుందని స్పష్టమైన సందేశాన్ని పంపింది’ అని ఆయన నొక్కి చెప్పారు. అధునాతన కాలుష్య గుర్తింపు వ్యవస్థలు, ప్రత్యేక పడవలు, ఆధునిక అగ్నిమాపక పరికరాలు, హెలికాప్టర్ హ్యాంగర్ సహా వైమానిక సౌకర్యాలతో సముద్ర ప్రతాప్, కఠినమైన సముద్ర పరిస్థితులలో కూడా సమర్థవంతంగా పనిచేయగలదు. ఈ సామర్థ్యాలు కాలుష్య సంఘటనలను సకాలంలో నియంత్రించడానికి, సముద్ర పర్యావరణ వ్యవస్థలు, తీరప్రాంత జీవనోపాధిని, నీలి ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి సహాయపడతాయని రక్షణ మంత్రి తెలిపారు. సముద్ర పర్యావరణ పరిరక్షణను వ్యూహాత్మక అవసరంగా, నైతిక బాధ్యతగా పేర్కొంటూ.. భారత్ ఇప్పుడు అధునాతన పర్యావరణ ప్రతిస్పందన సామర్థ్యాలు కలిగిన కొన్ని దేశాలలో ఒకటిగా నిలిచిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. స్వచ్ఛమైన సముద్రాలు సురక్షతమైన వాణిజ్యాన్ని, జీవితాలను, స్థిరమైన సముద్ర వాతావరణాన్ని నిర్ధారిస్తాయని, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి కట్టుబడిన బాధ్యతాయుతమైన సముద్ర శక్తిగా భారతదేశ పాత్రను బలోపేతం చేస్తాయని ఆయన వివరించారు.

# మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, “సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది” అని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. “‘నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం’ అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్”’ అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. “ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది” అని వివరించారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

సభ ధిక్కారానికి సంబంధించి హక్కుల తీర్మానాన్ని సమర్పించారు. శాసనసభలో కృష్ణా జలాలపై జరిగిన చర్చ సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చి సభను తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు చేపట్టాలని కోరారు. అసెంబ్లీ సెక్రటరీని కలిసిన వారిలో బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, విజయుడు, అనిల్ జాదవ్ ఉన్నారు. శాసనసభలో శనివారం రోజున కృష్ణా జలాలపై జరిగిన చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఏపీ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిలిపివేతపై తప్పుడు ప్రకటనలు చేశారని, సాగునీటి విషయాలపై జరిగిన రెండు అపెక్స్ కౌన్సిల్ సమావేశాల మినిట్స్‌ను వక్రీకరించారని అలాగే తెలంగాణ, ఏపీ మధ్య తాత్కాలిక కృష్ణా జలాల పంపిణీ ఒప్పందాన్ని ఒక కట్టుబడి ఉండే ఒప్పందంగా చిత్రీకరించారని ఆరోపిస్తూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈ తీర్మానం సమర్పించారు. శనివారం సభలో సాగునీటిపై జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి అన్ని విషయాలలోనూ ప్రాథమికంగా అధికార ఉల్లంఘనకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఆరోపించారు. హక్కుల తీర్మానాన్ని ప్రారంభించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కోరింది. స్పీకర్ సభా కార్యకలాపాలతో బిజీగా ఉన్నందున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ లేఖను అసెంబ్లీ కార్యదర్శికి సమర్పించారని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# అసెంబ్లీలో మేడారం జాతర సందడి

ములుగు జిల్లా, తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ఈ జాతరను ప్రతి రెండేళ్లకోసారి నిర్వహిస్తారు. ఈ మహా జాతర 2026 జనవరి 28 నుండి జనవరి 31 వరకు 4 రోజులపాటు జరుగనుంది. మహా కుంభమేళా తర్వాత దేశంలోనే అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే జాతర ఇదే కావడంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు మేడారం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ. 230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది.

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ ఎస్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్క–సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పలువురు పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి మేడారం జాతరకు ఆహ్వానించారు. ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేసి మహా జాతరకు రావాలని మంత్రులను కోరారు. ఇక ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ. 230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. ఈ నెల 19న సమ్మక్క–సారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు. సరికొత్తగా అభివృద్ధి చేసిన మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా, పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మితమవుతోంది.

సమ్మక్క- సారలమ్మల త్యాగాలు, ఆదివాసీల చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు. ఆదివాసి సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికత సమ్మేళనంగా మేడారం ముస్తాబైంది. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు మేడారాన్ని దర్శించుకుంటున్న నేపథ్యంలో, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రముఖులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అధికారికంగా అందజేశారు. ఆహ్వానం అందుకున్న ప్రముఖులు ఆదివాసి అతిపెద్ద జాతరకు తప్పకుండా హాజరవుతామని తెలిపారు.

# నియోజకవర్గంలో జోక్యం చేసుకుంటున్నారు

**కర్నూలు** తన నియోజకవర్గంలో కొందరు కావాలని జోక్యం చేసుకుంటున్నారని, తనను రెచ్చగొడితే తీవ్ర పరిణామాలుంటాయని తెలుగుదేశం పార్టీ మంత్రి టీజీ భరత్ హెచ్చరించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తాను ఎవరి జోలికి వెళ్లలేదని, కానీ కొందరు తన నియోజకవర్గంలో వేలు పెడుతున్నారని ఆయన అన్నారు. తన వ్యూహాలను ఎవరూ తట్టుకోలేరని, తనను రెచ్చగొడితే ఇబ్బందులు తప్పవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- కొత్తగా 490 వెంటిలేటర్లు, 9 ఎంఆర్ఐ యంత్రాల కొనుగోలుకు నిర్ణయం**

**- నిమ్స్‌లో 125 వెంటిలేటర్లు.. ఖాళీగా ఉన్న 850 ఉద్యోగాల భర్తీ**

**- అంబులెన్స్ రెస్పాన్స్‌టైమ్‌ను 10 నిమిషాలకు తగ్గించేందుకు చర్యలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రులను సమూలంగా బలోపేతం చేస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. రాష్ట్రంలో అత్యున్నత వైద్య సేవలందించే నిమ్స్ ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. నిమ్స్‌లో అదనంగా 125 వెంటిలేటర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఖాళీగా ఉన్న 850 ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేస్తామని సభకు హామీ ఇచ్చారు. శాసనసభ వేదికగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి అనుగుణంగా అత్యాధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,790 వెంటిలేటర్ బెడ్లకు అదనంగా మరో 490 వెంటిలేటర్లను కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. వీటిని గాంధీ, ఉస్మానియా, ఎంజీఎంతో పాటు జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే, రోగ నిర్ధారణలో కీలకమైన 9 కొత్త ఎంఆర్ఐ యంత్రాలను వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల పేదలకు ఖరీదైన పరీక్షలు ఉచితంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు.

## 10 నిమిషాల్లోనే అంబులెన్స్.. వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు

అత్యవసర సేవలపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని, కొత్త అంబులెన్స్‌ల రాకతో రెస్పాన్స్ సమయం 18 నిమిషాల నుంచి 13 నిమిషాలకు తగ్గిందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది మరో 79 అంబులెన్స్‌లను ప్రవేశపెట్టి ఈ సమయాన్ని 10 నిమిషాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. డయాలసిస్ రోగుల కోసం ప్రతి 25 కిలోమీటర్లకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై బస్తీ దవాఖానాల్లో మందుల కొరత లేకుండా నేరుగా సెంట్రల్ స్టోర్స్ నుంచి సరఫరా చేసేలా కొత్త విధానం తెస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

# స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీల కార్యక్రమంలోప్రతి పల్లెటూరు స్వచ్ఛ గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలి

**- నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు**



**నరసరావుపేట** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీలు కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గం లోని రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త కుప్పలు లేని గ్రామాలుగా అభివృద్ధి చెందినందుకు గ్రామ ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో వర్మీ కంపోస్ట్ తయారీ ప్రక్రియ మొదలుపెట్టాలని సూచించారు. గ్రామంలో రహదారులు వెంబడి ఉన్న పేడ దిబ్బలను రైతులు స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. గ్రామంలో యువకులందరూ ఓ కమిటీగా ఏర్పడి గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చొరవ చూపించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రతిరోజు ఉదయం చెత్తను సేకరించేందుకు గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ తమ ఇంటి నుండి వచ్చే చెత్తను గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, డ్వామా పీడీ, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, ఎస్ ఈ, సొసైటీ చైర్మన్ ఇంటూరి ప్రసాద్, నాగిరెడ్డి, గాడ్డుపర్తి సురేష్, పులుకూరి జగ్గయ్య, ఎంపీడీవో, ఎమ్మార్వో, సుబ్బయ్యపాలెం మరియు తురుమెల్ల గ్రామ నాయకులు ఉమ్మడి కుటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎద్దులదొడ్డి,పెండేకల్ గ్రామాలలో స్వచ్ఛ సంక్రాంతి

**- స్వచ్ఛ పంచాయితీ కార్యక్రమాలు**

**తుగ్గలి:** తుగ్గలి మండల వ్యాప్తంగా గల తుగ్గలి,ఎద్దులదొడ్డి, పెండేకల్ తదితర గ్రామాల యందు మండల స్థాయి అధికారులు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయితీ కార్యక్రమం పై గ్రామ సభలను నిర్వహించారు. సోమవారం రోజున ఎంపీడీవో విశ్వ మోహన్,డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి లు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ సభలను నిర్వహించారు. ఈ గ్రామ సభలలో భాగంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలను మరియు గ్రామాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు. గ్రామ వీధులలో ఎటువంటి చెత్తాచెదారం లేకుండా,కాలువలలో ఎటువంటి ప్లాస్టిక్ వర్గాలు లేకుండా వీధులను శుభ్రపరిచి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు. సంక్రాంతి పండుగకు గ్రామాలు అన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలియజేశారు. అదేవిధంగా వికసిత్ భారత్ ? జీరాంజీ పథకం ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రజల కొరకు 125 రోజుల ఉపాధి పని దినాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వారు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి సర్పంచ్ రాముల విజయ్,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్,బ్రహ్మానంద రెడ్డి,పెండేకల్లు ఎంపీటీసీ రంగన్న,పంచాయతీ కార్యదర్శులు గోపాల్,రామకృష్ణ,శివ,గీత,వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, సచివాలయ ఉద్యోగులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ం

# వింజమూరులో ఉద్రిక్తత

**నెల్లూరు** నెల్లూరు జిల్లా వింజమూరు ఎంపీపీ ఎన్నికలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఐదుగురు వైసీపీ ఎంపీటీసీలు ప్రయాణిస్తున్న కారును అడ్డగించి టీడీపీ నేతలు కిడ్నాప్ చేసినట్లు సమాచారం. టీడీపీ ఎమ్మెల్యే కాకర్ల వర్గీయులు దాడి చేసినట్లు తెలిసింది. ఎంపీటీసీలు మల్లికార్జున్, రత్నమ్మ, మోహన్ రెడ్డిలను నిర్బంధించి, దాడి చేసినట్లు వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

# విస్తృత సమీక్ష సమావేశం



శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన విస్తృత సమీక్ష సమావేశంలో శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి జోన్లకు అడిషనల్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న అధికారి జి. శ్రీజన పాల్గొన్నారు. ఆమెతో పాటు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే, సూపరింటెండింగ్ ఇంజనీర్ శంకర్, డీసీ శేర్లింగంపల్లి ప్రశాంతి, డీసీ మియాపూర్ శశిరేఖ, డీసీ నర్సింగ్ కృష్ణమోహన్ రెడ్డి, డీసీ అమెన్పూర్ ప్రదీప్, డీసీ పటాన్‌చేరు సురేష్, అలాగే అన్ని సర్కిళ్లకు చెందిన ఉప కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరీ అధికారి, గేమ్స్ ఇన్స్పెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శేర్లింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారాలు మరియు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. విభాగాల మధ్య సమన్వయం అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్ స్పష్టం చేశారు. సమిష్టి కృషితో శేర్లింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అసంపూర్తిగా మిగిలిన పనులు త్వరితగతిన ముగుస్తాయనే నమ్మకం వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రాంతంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర మౌలిక వసతులను అందించడం జిహెచ్‌ఎంసి యొక్క ప్రధాన బాధ్యత అన్నారు. ఇందుకు సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సౌకర్యాలు చేరేలా కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సమీక్ష సమావేశం ద్వారా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో అభివృద్ధి పనులకు మరింత వేగం అందనుంది.

## అధ్యక్ష ప్రత్యేక క్రీడా విధానం తెస్తే

# దేశానికే తెలంగాణ ఆదర్శం

**-ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**

**కేంద్రం 'ఖేలో ఇండియా' పథకం ద్వారా రూ.7.5 లక్షల ఇస్తోంది**

**గ్రామీణ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అవసరం**

**స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ మల్క కొమురయ్య ప్రత్యేక విజ్ఞప్తి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అపారమైన క్రీడా ప్రతిభ ఉన్నా గ్రామీణ యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని, అయితే వారికి తగిన గుర్తింపు, మౌలిక వసతులు, ఆర్థిక ప్రోత్సాహం లేకపోవడం వల్ల వారు ముందుకు రాలేకపోతున్నారని ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

### ఖైలో ఇండియా స్ఫూర్తి కావాలి..

శాసనసభలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖేలో ఇండియా' పథకం ద్వారా ప్రతిభ గల ఒక్కో క్రీడాకారుడికి సుమారు రూ. 7.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా సమగ్రంగా ప్రోత్సహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ తరహా సమర్థవంతమైన క్రీడా విధానాలు తెలంగాణ రాష్ట్రంలోనూ మరింత బలంగా అమలవ్వాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా స్ఫూర్తి కలిగిన ప్రభుత్వం మన రాష్ట్రంలో అధికారంలో ఉందని, ఇప్పటికే పలు రంగాల్లో ప్రజా సంక్షమానికి ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో, క్రీడారంగానికీ ప్రత్యేక విధానం రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్సీ అభిప్రాయపడ్డారు.

### ప్రతిభ గల వారికోసం స్పెషల్ సెలెక్షన్ వ్యవస్థ..

గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించేందుకు ప్రత్యేక సెలక్షన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వారికి నాణ్యమైన శిక్షణ, కోచ్‌లు, మౌలిక వసతులు, వసతి గృహాలు, ఆహార భత్యాలు, పోటీ ఖర్చులు వంటి అంశాల్లో ప్రభుత్వ సహకారం అందించాలని సూచించారు.

### గ్రామీణ యువత తల్చుకుంటే ఒలింపిక్స్ తెస్తారు : కొమురయ్య

ఇలా సమగ్ర ప్రోత్సాహం అందిస్తే తెలంగాణ గ్రామీణ యువత ఒలింపిక్స్, కామన్‌వెల్త్, ఆసియా గేమ్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై రాష్ట్రం, దేశానికి కీర్తి తీసుకురాగలరని మల్క కొమురయ్య విశ్వాసం వ్యక్తం చేశారు.

### దేశానికే తెలంగాణ ఆదర్శం కాదా

ఈ మేరకు గౌరవనీయ స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, క్రీడారంగాన్ని ఒక విధానాత్మక ఉద్యమంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. గ్రామీణ క్రీడాకారులకు సరైన అవకాశాలు కల్పిస్తే, తెలంగాణ క్రీడా పటంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## లాలూ ప్రసాద్ యాదవ్ పిటిషన్‌పై సీబీఐకి నోటీసులు

కుంభకోణంలో ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పిటిషన్‌పై స్పందన తెలియజేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు సోమవారం సిబిఐని ఆదేశించింది. అయితే ఈ దశలో విచారణను నిలిపివేయలేమని జస్టిస్ సూర్యకాంత శర్మ వ్యాఖ్యానించారు. కేసులో సిబిఐ వివరణను పరిశీలించకుండా ఆదేశాలు తీసుకోలేమని పేర్కొన్నారు. సిబిఐకి నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను జనవరి 14కి వాయిదా వేసింది. గతేడాది అక్టోబర్ 13న ట్రయల్ కోర్టు లాలూ ప్రసాద్ యాదవ్ ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు తేజస్వీ యాదవ్ సహా మరో 11మందిపై ఐపిసి కింద మోసం, నేరపూరిత కుట్ర మరియు అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద అభియోగాలను మోపింది. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ లాలూ ప్రసాద్ యాదవ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# రెవెన్యూ క్లినిక్స్‌తో ప్రజలకు వేగవంతమైన పరిష్కారం

**ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 255 దరఖాస్తుల స్వీకరణ**

**కలెక్టర్ రాజకుమారి గణియా**




నంద్యాల (ప్రశ్న న్యూస్ )జిల్లాలో రెవెన్యూ సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో కలెక్టరేట్ ఆవరణంలో రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజల నుంచి మొత్తం 255 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం నిర్వహించిన ఈ రెవెన్యూ క్లినిక్స్‌కు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్‌ఓ రాము నాయక్, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత రెవెన్యూ డెస్క్‌లలో నమోదు చేసి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు నేరుగా సేవలు అందిస్తూ రెవెన్యూ శాఖపై నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా సమస్యల పరిష్కారం పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి -9, అడంగల్ సవరణలకు సంబంధించినవి-64, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి -48, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి-25, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్‌ఓఆర్‌కు సంబంధించినవి-30, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి-52, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి-27 దరఖాస్తులు ఉన్నాయన్నారు. స్వీకరించిన అన్ని సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరిస్తామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి రెవెన్యూ క్లినిక్స్‌ను కొనసాగించి ప్రజలకు సత్వర న్యాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు

## వైద్యారోగ్య శాఖ ప్రతి కదలికపై

# ప్రజలకు నిరంతర సమాచారం

**19 నెలల కూటమి పాలనలో రోజుకొక పత్రికా ప్రకటన విడుదల**

**ప్రజారోగ్య భద్రత దిశగా ప్రయత్నాలపై 413 ప్రకటనలు జారీ**

**ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కృషి**

**మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



అమరావతి ( ప్రశ్న న్యూస్) సమగ్ర పురోభివృద్ధికి అత్యంత కీలకమైన నాణ్యమైన మానవ వనరుల ఏర్పాటుకు ప్రజారోగ్య భద్రత అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని గత 19 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఈ దిశగా వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రతి ప్రయత్నాన్ని ప్రజలకు తెలియజేయడంపై దృష్టి సారించామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ ప్రయత్నంలో భాగంగా గత 19 నెలల్లో వివిధ అంశాలపై మంత్రిత్వ శాఖ 413 పత్రికా ప్రకటనలు జారీ చేసిందని సోమవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా కూటమి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా వ్యవహరించిందని మంత్రి అన్నారు. ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వ ప్రయత్నాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సమాచారం అందజేయడంపై వైద్యారోగ్య శాఖ దృష్టిపెట్టిందని మంత్రి తెలిపారు.

### రోజుకొక ప్రకటన జారీ

గత 19 నెలల కాలంలో సుమారు మొత్తం 380 పనిదినాలుండగా ప్రజల సమాచారం కోసం కనీసంగా ప్రతి పనిరోజుకి ఒక పత్రికా ప్రకటన జారీ చేయడం జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొత్తం 413 పత్రికా ప్రకటనల్లో 132 ప్రకటనలు తమ కార్యాలయం నుండి వివిధ ప్రధానాంశాలపై జారీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ రీతిన మంత్రి కార్యాలయం వారానికి సగటున 2 పత్రికా ప్రకటనలు జారీ చేసిందని తెలిపారు. మంత్రిత్వ శాఖ అధీనంలోని పలు విభాగాలు, జాతీయ ఆరోగ్య మిషన్( ఎన్‌హెచ్‌ఎం) కింద అమలు చేయబడుతున్న దాదాపు 35 ఆరోగ్య పథకాల అమలు గురించి 281 పత్రికా ప్రకటనలు విడుదలైనట్లు ఆయన తెలిపారు.

### మీడియాకు కృతజ్ఞతలు

ప్రజారోగ్య భద్రత ప్రాధాన్యత దృష్ట్యా వైద్యారోగ్య శాఖ ప్రయత్నాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేయవేడంలో ఆసక్తి చూపిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న పలు ప్రధాన కార్యక్రమాలకు కూడా విస్తృత ప్రచారాన్ని కల్పించి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

### పత్రికా ప్రకటనల్లో చోటు చేసుకున్న అంశాలు

గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో వైద్యారోగ్య రంగంలో నెలకొన్న పరిస్థితులు వాటిని చక్కదిద్దడానికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు చర్యలు, ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపర్చడానికి అవసరమైన చర్యల గుర్తింపు వాటి అమలు, వైద్యులు ఇతర సిబ్బంది నియామకం, బోధానాసుపత్రుల పనితీరు మెరుగుపర్చేడానికి 30 సూత్రాల కార్య ప్రణాళిక, క్రమం తప్పకుండా మంత్రి నిర్వహించిన సమీక్షలు, వైద్య సిబ్బంది హాజరు మెరుగుపర్చడానికి చేపట్టిన నియంత్రణ దాని ఫలితాలు, వివిధ సమయాల్లో కొన్ని వ్యాధులు ప్రబలినప్పుడు చేపట్టిన చర్యలు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ప్రజారోగ్య రక్షణకు చేపట్టిన చర్యలు, పిపిపి విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధి, హైబ్రిడ్ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా, ఆరోగ్య-ఐశ్వర్య ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రగ్స్ ఆహార పదార్థాల తనిఖీ ప్రయోగశాలల నిర్మాణం, ఆయుష్ సేవల విస్తృతి, క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణం, డయాగ్నొస్టిక్ పరికరాల కొనుగోలు, కొత్త శానిటేషన్ ఏజెన్సీల నియామకం, 108 మరియు 104 సేవల నిర్వహణకు పటిష్టమైన నిబంధనలతో కొత్త ఏజెన్సీ నియామకం వంటి పలు అంశాలపై నిరంతరం మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

## కాంగ్రెస్ నాయకులను దూషించే

# నైతిక హక్కు కేటీఆర్ కు లేదు

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం హామలుచేస్తుంది**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్టీ అధ్యక్షులు కట్పల్లి నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన రాహుల్ గాంధీ ని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అవమానించే నైతిక హక్కు లేదన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ని కేటిఆర్ అవమానించడం అంటే ఆది కేటీఆర్ అవివేకానికి, అహంకారానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేయడం లేదు అని కేటీఆర్ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని,గతంలో బిఆర్ఎస్ అధికారంలో రాకముందు దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, ప్రతి పేదవానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్నారు తప్ప ఏ ఒక్కరికి కూడా లబ్ధి చేకూర్చలేదు అని నగేష్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినా హామీల మేరకు అధికారంలోకి రాగానే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు అందించడం జరిగిందని, ఇల్లు లేని పేదలకు ఇందిర ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, దాదాపు 22 కోట్ల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతులందరికీ ప్రతి సంవత్సరం 12000, రైతుబంధు అందించడం జరుగుతుందని, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుంది అని, రేషన్ దుకాణాలలో సన్న బియ్యం అందించడం జరుగుతుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీని నెరవేరుస్తుంది అని నగేష్ రెడ్డి అన్నారు. కేటీఆర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి పైన అనుచిత వాక్యాలు చేసే స్థాయి లేదు అని, కేటీఆర్ చేసిన వాక్యాలను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని నగేష్ రెడ్డి అన్నారు . ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా కేవలం ఫామ్ హౌస్ లోనే ఉంటూ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సరైనది కాదు అని, ప్రజలలో ఉంటేనే ప్రభుత్వం పని చేస్తుందో చేయట్లేదు తెలుస్తుంది అని, ఇటీవల సిఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆయన దగ్గరికి వెళ్లి మరి కరచాలనం చేసి మాట్లాడడం జరిగిందని ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతికి నిదర్శనమని, కానీ ముఖ్యమంత్రి దగ్గరికి వచ్చినప్పుడు కూడా నిలబడని కేటీఆర్ ఎలాంటి సాంస్కృతి అలవాటు చేసుకున్నాడు ప్రజలందరూ గమనించారని కేటీఆర్ కేవలం అహంకార ధోరణితో మాత్రమే ఆలోచిస్తున్నాడని నగేష్ రెడ్డి అన్నారు. మరొకసారి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వాక్యాలు చేస్తే టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, ప్రచార కమిటీ సభ్యులు జావిద్ అక్రమ్, సేవదల అధ్యక్షులు సంతోష్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి, రాజేందర్, శోభన్, కౌశిక్, దేగం గంగారెడ్డి, గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లేసి గెలిపించుకున్నాం

**బెస్తలకు రాజకీయ పదవులు ఇయ్యలేరా**

**: అఖిల భారత బెస్త మహాసభ**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బెస్త కులస్తులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని అఖిల భారత బెస్త మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 18 లక్షల మంది బెస్తలకు కనీసం నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, డైరెక్టర్లు , దేవాదాయశాఖ చైర్మన్ డైరెక్టర్లు కేటాయించలేదని అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పీజీ వెంకటేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే ప్రకటించిన 23 జిల్లాల తెలుగుదేశం పార్టీ కమిటీల్లో, కనీసం జిల్లా పదవుల్లో కూడా బెస్త కులస్తుల్లో ఒక్కరికీ కేటాయించకపోవడం బాధాకరమన్నారు. సోమవారం మంగళగిరిలో గల తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిమ్మల రామానాయుడుకి అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పీజీ వెంకటేష్ , టిడిపి సీనియర్ నాయకులు బెస్త సంఘం రాష్ట్ర నాయకులు కాసుల కులయప్ప వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర స్థాయిలోని లక్షలాది మంది బెస్తలను ఒక బెస్త కుల కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ లకే పరిమితం చేయడం ఎంత వరకు సమంజసం అని దశాబ్దాల కాలంగా తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తున్న బెస్తలు చాలా ఆవేదనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుళ్తానని రామానాయుడు హామీ ఇచ్చారు.

# ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరు కావాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణిలో పాల్గొనాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 70 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి, పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తరహాలోనే జిల్లా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం ప్రగతిని పర్యవేక్షించేందుకు ఆన్లైన్ విధానాన్ని అవలంభిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని హితవు పలికారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కాకూడదని, కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు తరలివచ్చి ప్రజావాణిలో వినతులు, ఫిర్యాదులు అందిస్తారని, జిల్లా అధికారులు అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు అనువుగా ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతోందనే విషయాలను తెలుసుకునేందుకు, శాఖా పరమైన అంశాలను గమనించేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రజావాణిలో పాల్గొనాలని, ప్రజలు సమర్పించే అర్జీలను పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, మండల ప్రత్యేక అధికారులు జిల్లా ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆయా కార్యక్రమాలు, పథకాల అమలు తీరును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ప్రతి శాఖ పనితీరు సమర్ధవంతంగా ఉండాలన్నారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నందున, సంబంధిత అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని అన్నారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిళ్లకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికల



విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఫాం-6, ఫాం-7 పరిష్కారంలో స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తదితరులు ఫిర్యాదులు స్వీకరించగా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు కలెక్టర్ ను ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించారు.

# తుంపర డీప్ కట్‌కు నీటి ప్రవాహం పునరుద్ధరణకు చర్యలు

**మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో,**

**మార్గదర్శకంతో తుంపర డీప్ కట్ పునరుద్ధరణ**

**పీఏబీఆర్ ఆయకట్టు టీబీసీ ప్రాంతంలో నీటి సమస్యలపై డిసెంబర్ 29న సమీక్షం తుంపర డీప్ కట్‌కు నీటి పునరుద్ధరణకు**

**చర్యలు:- మంత్రి సత్య కుమార్ యాదవ్.**



ధర్మవరం,(ప్రశ్న న్యూస్ )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం యం ఎల్ ఎ సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పీఏబీఆర్ ఆయకట్టు పరిధిలోని టీబీసీ (తాడిపత్రి బ్రాంచ్_నాల్) ప్రాంతాన్ని డిసెంబర్ 29న సందర్శించి తాగునీటి సాగునీటి సమస్యలపై సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో, ముఖ్యంగా హెచ్ ఎల్ సి ఎస్.ఈ. సుధాకర్ తో విస్తృతంగా చర్చలు జరిపిన అనంతరం, చర్చల్లో భాగంగా పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంగా హెచ్ ఎల్ సి ఎస్.ఈ. సుధాకర్ వివరించినట్లుగా ం గత మూడు నెలలుగా మిడ్ పెన్నార్ రిజర్వాయర్ నుండి మిడ్ పెన్నార్ సౌత్_నాల్ ద్వారా నీరు సుబ్బరాయ సాగర్ రిజర్వాయర్‌తో పాటు ఇతర ప్రాంతాలకు నిరంతరంగా ప్రవహిస్తోంది. అయితే సుబ్బరాయ సాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు వెళ్లే ప్రధాన కాలువ నుండి తుంపర డీప్_నాల్‌కు నీటిని మళ్లించే వ్యవస్థలో సుమారు పది రోజుల క్రితం సాంకేతిక లోపం ఏర్పడిందని తెలిపారు. ఈ లోపం కారణంగా తుంపర డీప్ కట్‌కు నీటి ప్రవాహం నిలిచిపోయిందని, దీనిని తక్షణమే పరిష్కరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ కు ఆదేశించడంతో, రాబోయే నాలుగు రోజుల్లోపు తుంపర డీప్ కట్‌కు నీటి ప్రవాహాన్ని పూర్తిగా పునరుద్ధరించేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని సుధాకర్ పేర్కొన్నారు. నియోజకవర్గ లోని గ్రామాల వారీగా అవసరాలను గుర్తించి తక్షణ పరిష్కారాలతో పాటు శాశ్వత పరిష్కారాలను కూడా అమలు చేయాలని అధికారులను కోరడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గ ప్రజలు మరియు రైతులు ఇబ్బందులు పడకుండా మంత్రి సత్య కుమార్ యాదవ్ పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తున్నారు అని హరీష్ బాబు స్పష్టం చేశారు.

# యువత పెడదారి పై అవగాహన కార్యక్రమం

**- ప్రేమలు మోసాలు మాదక ద్రావ్యాలు.**

**- సైబర్ నేరాలు. ఆన్లైన్ గెమింగ్స్.,**

**రోడ్డు ప్రమాదల**





నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఎల్లారెడ్డి మండలశీలో మైనారటి గురుకుల పాఠశాలలో ఈ రోజున యువత పెడదారి ప్రేమలు మోసాలు మాదక ద్రావ్యాలు.సైబర్ నేరాలు, ఆన్లైన్ గెమింగ్స్.రోడ్డు ప్రమాదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీస్, ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం ఎల్లారెడ్డి సబ్-ఇన్స్పెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం.1930 ,షి టీమ్స్ టోల్ ఫ్రీ నం.8712686094, అత్యవసర సమయంలో డైల్. 100 కాల్ చేయాలని డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి, మహిళలు,చిన్న పిల్లలపై జరుగు లైంగిక నేరాలు బాల్య వివాహాలు మరియు సేల్ ఫోన్స్, యూట్యూబ్,ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని తల్లి తండ్రులు చెప్పినట్టు వినాలని వారిని గౌరవ వించాలని, పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి యు.శేషరావు పీసీ. సాయిలు పాటలు మాటల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం విజవంతం చేయడమైనది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మహమ్మద్ రఫత్ మరియు ఉపాధ్యాయ బృందం బ్లూ కోట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు

**మంత్రి నాదెండ్ల మనోహర్**



శ్రీకాకుళం,( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నామని, రైతు సంక్షమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన పలు ధాన్యం సేకరణ కేంద్రాలను, గోదాములు, రైస్ మిల్లులను తనిఖీ చేసి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. మంత్రి తన పర్యటనలో భాగంగా తొలుత అరసవెల్లిలోని మండల స్థాయి పౌరసరఫరాల గోదామును తనిఖీ చేశారు. అక్కడ అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రజా పంపిణీ వ్యవస్త (పి డి ఎస్) ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న చ్కర ప్యాట్లను స్వయంగా తూకం వేసి పరిశీలించారు. అనంతరం గార మండలం రామచంద్రాపురంలోని శ్రీనివాస రైస్ మిల్లును సందర్శించి మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణపై రామచంద్రాపురం పరిసర గ్రామాల్లో రైతులతో ముచ్చటించగా, డబ్బులు కేవలం 4 గంటల్లోనే పడ్డాయని రైతులు చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద తరుగు, తేమ పేరుతో వేధింపులు ఉన్నాయా అని ఆరా తీయగా, అలాంటి ఇబ్బందులేమీ లేవని రైతులు బదులిచ్చారు.

### గత ప్రభుత్వ బకాయిలను మేమే తీర్చాము..

గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన సుమారు రూ. 1674 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పూర్తిగా చెల్లించి రైతులను ఆదుకుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే రూ. 1000 కోట్లు, రెండో నెలలో మిగిలిన రూ. 674 కోట్లు విడుదల చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ పూర్తయిందని తెలిపారు. దీని ద్వారా సుమారు 6 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 9,300 కోట్లను కేవలం 24 గంటల్లోనే జమ చేశామని వివరించారు. ఇక శ్రీకాకుళం జిల్లా విషయానికొస్తే.. 6.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యనికి గానూ ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ. 1200 కోట్లను రైతుల ఖాతాలకు చేరవేశామన్నారు. జిల్లాలో మిగిలిన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు, మిల్లర్లకు, హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ ఎండీ సేనాపతి ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లా పౌర సరఫరాల అధికారి జి. సూర్య ప్రకాశరావు, మేనేజర్ వేణుగోపాల్, శ్రీకాకుళం తహసీల్దార్ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్



శ్రీకాకుళం,( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నామని, రైతు సంక్షమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన పలు ధాన్యం సేకరణ కేంద్రాలను, గోదాములు, రైస్ మిల్లులను తనిఖీ చేసి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు.మంత్రి తన పర్యటనలో భాగంగా తొలుత అరసవెల్లిలోని మండల స్థాయి పౌరసరఫరాల గోదామును తనిఖీ చేశారు. అక్కడ అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రజా పంపిణీ వ్యవస్త (పి డి ఎస్) ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న చ్కర ప్యాట్లను స్వయంగా తూకం వేసి పరిశీలించారు. అనంతరం గార మండలం రామచంద్రాపురంలోని శ్రీనివాస రైస్ మిల్లును సందర్శించి మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణపై రామచంద్రాపురం పరిసర గ్రామాల్లో రైతులతో ముచ్చటించగా, డబ్బులు కేవలం 4 గంటల్లోనే పడ్డాయని రైతులు చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద తరుగు, తేమ పేరుతో వేధింపులు ఉన్నాయా అని ఆరా తీయగా, అలాంటి ఇబ్బందులేమీ లేవని రైతులు బదులిచ్చారు.

గత ప్రభుత్వ బకాయిలను మేమే తీర్చాము..

గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన సుమారు రూ. 1674 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పూర్తిగా చెల్లించి రైతులను ఆదుకుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే రూ. 1000 కోట్లు, రెండో నెలలో మిగిలిన రూ. 674 కోట్లు విడుదల చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ పూర్తయిందని తెలిపారు. దీని ద్వారా సుమారు 6 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 9,300 కోట్లను కేవలం 24 గంటల్లోనే జమ చేశామని వివరించారు. ఇక శ్రీకాకుళం జిల్లా విషయానికొస్తే.. 6.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యనికి గానూ ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ. 1200 కోట్లను రైతుల ఖాతాలకు చేరవేశామన్నారు. జిల్లాలో మిగిలిన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు, మిల్లర్లకు, హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ ఎండీ సేనాపతి ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లా పౌర సరఫరాల అధికారి జి. సూర్య ప్రకాశరావు, మేనేజర్ వేణుగోపాల్, శ్రీకాకుళం తహసీల్దార్ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్‌లో 21 వేల ఫ్రెషర్ల నియామకం

**- 2026లో ఇన్ఫోసిస్‌లో 21 వేల ఫ్రెషర్ల నియామకం**

ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ 2026లో దాదాపు 21,000 మంది ఫ్రెషర్లను నియమించుకోనుంది. ప్రత్యేక టెక్ జాబ్‌ల కోసం సంవత్సరానికి రూ.7 లక్షల నుంచి రూ.21 లక్షల వరకు ప్యాకేజీలు అందించనుంది. ఈ జీతాలను నాలుగు స్లాబ్‌లుగా విభజించారు. స్పెషలిస్ట్ ప్రోగ్రామర్ ఎల్3 (ట్రైనీ)కు వార్షికంగా రూ.21 లక్షలు, ఎల్2కు రూ.16 లక్షలు, ఎల్1కు రూ.11 లక్షలు, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజనీర్‌కు రూ.7 లక్షలు ఇస్తారు. ఈ జాబ్‌ల కోసం బిఇ, బిటెక్, ఎంఇ, ఎంటెక్, ఎంసిఎ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎఐపై దృష్టి పెట్టిన కారణంగానే ఈ జీతాల పెంపు జరిగిందని ఇన్ఫోసిస్ సిహెచ్ఆర్ఒ షాజీ మాథ్యూ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 12,000 మంది ఫ్రెషర్లను నియమించామని సిఎఫ్ఒ జయేష్ సంఘ్రాజ్కా తెలిపారు. కంపెనీలో ఉద్యోగుల సంఖ్య వరుసగా ఐదో త్రైమాసికంలో పెరిగింది.

# రెవిన్యూ క్లినిక్ లను సమర్ధ వంతగా నిర్వహించండి.

**జిల్లా కలెక్టర్కృతిక శుక్లా**



పల్నాడు (ప్రశ్న న్యూస్) రెవెన్యూ క్లినిక్ లు సమర్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్కృతిక శుక్లా తెలిపారు. cరెవెన్యూ క్లినిక్c కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని కలెక్టర్ ప్రకటించారు. కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ శిబిరాలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనంతరం రెవెన్యూ క్లినిక్ లలో ఏర్పాటుచేసిన నాలుగు శిబిరాలను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన రెవెన్యూ దస్త్రాలు, వాటి పరిష్కారం ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలోని ప్రజలంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వికసిత్ భారత్ లక్ష్య సాధనకు గ్రామసభలే పునాది



వీబీ జి రామ్ జీ గ్రామసభ అవగాహన పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి (ప్రశ్న న్యూస్ )వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుళ్లాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పిజిఆర్ఎస్ హాల్లో గ్రామసభల అవగాహనపై రూపొందించిన వీబీ జి రామ్ జీ ప్రచార పాంప్లేట్స్, పోస్టర్లను కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీబీ జి రామ్ జీ కార్యక్రమానికి అనుగుణంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభల ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే శ్రామికులు అందరూ వీబీ జి రామ్ జీ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. మెరుగైన హామీ, దృఢమైన నిబద్ధత, సమర్థ పాలన - ఇదే వికసిత్ భారత్ లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామసభలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, జిల్లా డ్వామా పీడీ విజయప్రసాద్, పుట్టపర్తి క్లస్టర్ ఏపీడి రమేష్ బాబు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో కాంగ్రెస్ నేత భూ కబ్జా ఆరోపణలు?

- మిడ్ మానేరు నిర్వాసితుల హక్కులపై రాజకీయ నీడ
- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు
- వారం రోజుల్లో విచారణ జరిపి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామం మిడ్ మానేరు జలాశయం ముంపునకు గురై నిర్వాసిత గ్రామంగా మారినప్పటికీ, పునరావాసం పేరుతో ప్రభుత్వం కేటాయించిన భూములపై రాజకీయ నేతల కన్ను పడిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నిర్వాసితుల నివాసాలు,మౌళిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయించిన భూముల్లో భాగంగా గ్రామంలో పార్కు ఏర్పాటు కోసం 916 గజాల స్థలాన్ని కేటాయించగా, అందులో 242 గజాలు కోర్టు వివాదంలో ఉండగా, మిగిలిన విలువైన స్థలం కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా నాయకుడు,ఓ మంత్రి ప్రధాన అనుచరుడిగా పేరున్న కూస రవీందర్ కబ్జా చేశాడని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.నిర్వాసితుల పిల్లలకు,గ్రామ ప్రజలకు ఉపయోగపడాల్సిన పార్కు స్థలం రాజకీయ నాయకుడి అధీనంలోకి వెళ్లడం పట్ల గ్రామంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ విషయమై గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు లేకపోవడంతో, అధికార యంత్రాంగంపై రాజకీయ ఒత్తిళ్లు పనిచేస్తున్నాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నీలోజిపల్లి గ్రామస్తులు ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ కు వినతిపత్రాన్ని సమర్పించి, ప్రభుత్వం కేటాయించిన భూమిని కబ్జాల నుంచి విముక్తం చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వినతిని స్వీకరించిన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్పందిస్తూ, పార్కు స్థలం వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, వారం రోజుల్లోగా నివేదిక సిద్ధం చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పలువురు గ్రామస్తులు వెల్లడించారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ కుసుంబా మహేందర్, గ్రామస్తులు చెంచు సంపత్, బాలకృష్ణ,కత్తెరపాక దర్శన్, కొనుకటి కమలాకర్, అవుల లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.అయితే రాజకీయంగా ప్రభావవంతుడైన నేతపై నిజంగా చర్యలు ఉంటాయా?నిర్వాసితుల భూములపై కబ్జాలకు అడ్డుకట్ట పడుతుందా?లేదా ఈ వ్యవహారం కూడా ఫైళ్లకే పరిమితమవుతుందా? అనే ప్రశ్నలు గ్రామంలో ఉత్కంఠను రేత్తిస్తున్నాయి.

## గ్రామ ఉపసర్పంచ్ చందన - జలందర్ కు శుభాకాంక్షలు - చిత్రపటం అందజేత



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి గ్రామంలో నూతనంగా ఉపసర్పంచ్‌గా ఎన్నికైన మెరుపుల చందన - జలంధర్ దంపతులను సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికగా చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో పెగ్గర్ల మహేందర్, పెగ్గర్ల రాజశేఖర్, సందరగిరి అశోక్, పొత్తూరి సురేష్ బాబు,పంగ రవి తదితరులు పాల్గొని, గ్రామ అభివృద్ధికి చందన - జలంధర్ మరింత కృషి చేయాలని ఆకాంక్షంచారు.

## డాక్టర్ ప్రసన్న హరికృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, స్తంభంపల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంటెస్టెడ్ చేసిన ప్రొఫెసర్, విన్నర్ పబ్లికేషన్స్ అధినేత డా. ప్రసన్న హరిక్రిష్ణ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన స్వగ్రామమైన గుండన్నపల్లిలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్తంభంపల్లి సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అ్కనపల్లి ఉపేందర్, చింతల కోట శ్రీనివాస్ గౌడ్, చంద్రగిరి వెంకటేష్, బొంగాని శ్రావణ్ కుమార్ గౌడ్, గంగాదర తిరుపతి, మహేందర్ తదితరులు ఉన్నారు.

## గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్



వేములవాడ.(ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో 2026ఉ27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ తెలిపారు. అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గురుకుల ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు జనవరి 21 వరకు స్వీకరిస్తారని, ఫిబ్రవరి 21న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం వంటి సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందిస్తారని పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఫోటో, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం వంటి అవసరమైన సర్టిఫికెట్లు తీసుకొని సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గడువు ముగిసేలోగా దరఖాస్తు పూర్తి చేసి, ఫిబ్రవరి 21న జరిగే పరీక్షకు సన్నద్ధంగా ఉండాలని విద్యార్థులకు నవీన్ గారు సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి అర్హ విద్యార్థి తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా ముద్దం కవిత- రవీందర్ గౌడ్ కుమార్తె ఆధ్య తొలి జన్మదిన వేడుకలు

- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరు- చిన్నారికి ఆశీస్సులు
- ముద్దం కుటుంబంలో నెలకొన్న పండుగ వాతావరణం






బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ మాజీ డైరెక్టర్ ముద్దం కవిత - రవీందర్ గౌడ్ దంపతుల కుమార్తె చిన్నారి "ఆధ్య" తొలి జన్మదిన వేడుకలను సోమవారం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారికి ఆశీస్సులు అందించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చొప్పదండి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ హాజరై చిన్నారి ఆధ్యకు శుభాశీస్సులు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, "చిన్నారి ఆధ్య ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్మంతురాలిగా ఎదిగి తల్లిదండ్రులకు, కుటుంబానికి గర్వకారణంగా నిలవాలని కోరుకుంటున్నాను. ఇలాంటి శుభకార్యాలు కుటుంబంలో సంతోషాన్ని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి. ఆధ్య జీవితం ఆనందంగా, వెలుగులతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దు...

- రెండేళ్లయినా తట్టెడు మట్టిపోయని మంథని ఎమ్మెల్యే
- కార్మికుల సొమ్మును పుట్‌బాల్ ఆటకు పెట్టిన రేవంత్‌రెడ్డి
- వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానన్న ఎమ్మెల్యేను ప్రశ్నించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని( ప్రశ్న న్యూస్) ఏపార్టీకైనా కార్యకర్తలే సుప్రీం అని, కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రామగిరి మండలం సెంటనరీకాలనీ సాయిరాం గార్డెన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడకు వెళ్లినా కోవర్టులు అన్యాయం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలంటున్నారని, కానీ అసలు చర్యలు తీసుకునేది కార్యకర్తలేనని ఆయన అన్నారు. ఎవరిని సస్పెండ్‌చేయాలన్నా కార్యకర్తలే చెప్పాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్యకర్తలు తమ పవర్ మర్చిపోతున్నారని, నికాస్సైన కార్యకర్త ఉంటే నాయకుడు, పార్టీ, నాయకత్వం నిలబెట్టేందుకు పోరాడుతాడన్నారు. ప్రతి ఒక్కరిలో నిలదీసే, ప్రశ్నించే తత్వం వస్తే అసలు కోవర్టు అనే పదం ఉండదన్నారు. కాంగ్రెస్సోళ్లు పనిచేయరు చేసిన పనిని విమర్శిస్తుంటారని, కానీ వారిని నిలదీస్తే వెనుకడుగు వేస్తారన్నారు. మనం నిలదీస్తామనే భయం లేకనే మనపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి రెండేళ్లు అయినా రామగిరి మండలంలో తట్టెడు మట్టిపోయలేదని, ఈ విషయంపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఎమ్మెల్యేగా పుట్ట మధు నాలుగేళ్లు పనిచేస్తే దుద్దిళ్ల కుటుంబం 40ఏండ్లుగా అధికారంలో ఉంటుంది కదా అభివృద్ది ఎందుకు చేయడం లేదని ప్రశ్నించేవారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ రక్తాన్ని ధార పోసి సింగరేణి సంస్థ మనుగడకు పాటుపడుతున్న కార్మికుల సొమ్మును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్ బాల్ ఆట కోసం కోట్లు వెచ్చించాడని ఆయన విమర్శించారు. ఈ ప్రాంతానికి, ఇక్కడ కార్మికుల సంక్షమం కోసం ముఖ్యమంత్రి, ఇక్కడ పాలకులు ఏమైనా చేశారా అనిప్రశ్నించారు. మాసారు 283ఇండ్లకు పైసలు ఇప్పిస్తడని గల్లలు ఎగిరేసిన లద్నాపూర్ నాయకులు ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లకు పైసలు ఇప్పించాడో చెప్పాలన్నారు. వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానని మంథని ఎమ్మెల్యే మాట్లాడాడని అలాంటి మాటలు విని మోసపోయారని ఆయన వాపోయారు. అర్థం చేసుకోకపోవడం, అమాయకత్వంతో మనంఉంటే వాళ్లు రాజ్యాలు ఏలుతుండగా మనం బానిసలుగానే ఉంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాదేవ్‌పూర్‌లో సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు పోటీ చేస్తే అందులో ఓడిపోయిన రెబల్ ఇంటికిపోయి మంథని ఎమ్మెల్యే పరామర్శించారని ఆయన అన్నారు. అయితే గెలిచిన నాయకుడు, ఓడిన నాయకుడు మాసారు దేవుడు అంటున్నారని ఆయన వాపోయారు. ఇప్పటి వరకు రామగిరి మండలంలో క్రమశిక్షణతో పార్టీని నడిపిస్తున్నారని, రాబోయే రోజుల్లో సైతం కలిసికట్టుగా సమిష్టితో ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జ్ఞాపకాలను గుర్తుచేసిన హోంకమింగ్



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని 'హోంకమింగ్-2025' పేరిట నిర్వహించినట్టు డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులను ఒకచోట చేర్చి, ఉమ్మడి వారసత్వం, శాశ్వత సంబంధాల వేడుకలో ఒక చిరస్మరణీయమైన మైలురాయిగా నిలిచిపోయేలా చేసిందన్నారు. ఇందులో పాల్గొన పూర్వ విద్యార్థులు తమ ప్రియమైన జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేసుకోవడం, వ్యక్తిగత అనుభవాలను ఇతరులతో పంచుకోవడం, వారి వృత్తిపరమైన ప్రయాణాలపై అవగాహనను కల్పించినట్టు తెలియజేశారు.అర్థవంతమైన సంభాషణలకు ఒక శక్తివంతమైన వేదికను ఈ కార్యక్రమం అందించిందన్నారు. విద్యార్థులలో ప్రేరణను పెంపొందిస్తూ విద్యాసంస్థ, దాని పూర్వ విద్యార్థుల మధ్య జీవితకాల బంధాన్ని బలోపేతం చేసినట్టు డైరెక్టర్ తెలిపారు. ఇది గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క శాశ్వత వారసత్వానికి, బలమైన, విద్యా సమాజాన్ని పెంపొందించడానికి దాని నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమాన్ని ఒక తీపి జ్ఞాపకంగా మార్చిన పూర్వ విద్యార్థులు, అతిథులందరికీ డైరెక్టర్ మిశ్రా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా పూర్వ విద్యార్థుల సమన్వయకర్త స్నేహ ఎస్. రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సూక్ష్మ ప్రణాళిక, సమన్వయం ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భవిష్యత్తును రూపొందించడంలో సమాజం, ఉమ్మడి చరిత్ర, సామూహిక వృద్ధి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసే శక్తివంతమైన సాధనంగా ఈ హోంకమింగ్ నిలిచిందన్నారు. ఈ సంబంధాలను బలోపేతం చేయడానికి, రాబోయే తరాలకు చెందినవారనే భావాన్ని పెంపొందించడానికి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కట్టుబడి ఉందని డైరెక్టర్ తెలియజేశారు.

## మునిరాజు నాయుడు మాతృమూర్తి మృతికి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి టిడిపి సీనియర్ నాయకులు తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజు నాయుడు మాతృమూర్తి మృతికి సంతాపం తెలియజేసిన స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబంతోపాటు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర అర్చకుల సమస్యలను తీర్చండి: గట్టు శ్రీనివాసచార్యులు

- అర్చకులకు ఉద్యోగులకు సదుపాయాలు కల్పించండి
- ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు అందించండి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్, మేడిపల్లి డిబిఆర్ గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అర్చక సమైక్య అధ్యక్షులు మరియు భాగ్యనగర అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు గట్టు శ్రీనివాసచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాలలో విధులు నిర్వహిస్తున్న అర్చకులు, అదే విధంగా అదే ఆలయాలలో కన్సాలిడేటెడ్ మరియు లేబర్ యాక్ట్ కింద విధులు నిర్వహిస్తున్న అర్చకుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, వారందరికీ తగిన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించుటకు మరియు మా సమస్యలను వారి దృష్టికి తీసుకువెళుటకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న పై స్థాయి ఉద్యోగులకు సమాన వేతనం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ప్రతి నెల ఒకటో తేదీన జీతాల చెల్లింపు, పదవీ విరమణ అనంతరం పెన్షన్ వంటి సదుపాయాలు ఉన్నప్పటికీ, కిందిస్థాయి అర్చకులు మరియు ఉద్యోగులకు ఎలాంటి సదుపాయాలు లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని,ఈ రోజు కూడా అనేక మంది అర్చకులు రూ.3,000 నుండి రూ.10,000 రూ.15,000 వరకు మాత్రమే వేతనం పొందుతూ అర్చక విధులను నిర్వహిస్తున్నారు. ఒకే ఆలయంలో ఒకే విధమైన విధులు నిర్వహిస్తున్నప్పటికీ సమానమైన వేతన విధానం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ సమస్యలన్నింటిని దృష్టిలో పెట్టుకొని, అర్చకులందరికీ సమాన వేతనం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, జీతాల నియమిత చెల్లింపు మరియు పదవీ విరమణ అనంతరం పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కి మరియు కమిషనర్ కి మా వినతిని వినిపించుటకు ఈ రాష్ట్ర స్థాయి సమావేశం ఉద్దేశమని ఈ సమావేశానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో గంగు ఉపేంద్ర శర్మ, మంగళగిరి తిరుపతాచార్యులు, రాజేశ్వరి శర్మ,రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఎండబ్ల్యూ టెండర్ రద్దు..

న్యూఢిల్లీ : వివాదాస్పదంగా మారిన ఏడు బిఎండబ్ల్యూ కార్ల కొనుగోళ్ల టెండరును అవినీతి నిరోధక వ్యవస్థ లోక్‌పాల్ రద్దు చేసింది. లోక్‌పాల్ కోసం మొత్తం రూ 8 కోట్ల విలువ చేసే విలాసవంత కార్ల సేకరణకు ఇందుకు ముందు టెండర్లు పిలిచారు. రెండు నెలల కిందటి ఈ నిర్ణయాన్ని ఇప్పుడు వెనకకు తీసుకున్నారని అధికారులు తెలిపారు. అత్యంత ఖరీదైన కార్ల కొనుగోళ్ల నిర్ణయంపై ప్రతిపక్ష పార్టీలు, సభ్య సమాజ కార్యకర్తలు, సోషల్ మీడియాలలో తీవ్రస్థాయి విమర్శలు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలోనే లోక్‌పాల్ వీటి సేకరణ నిర్ణయం వెనుకకు తీసుకుంది. లోక్‌పాల్ పూర్తి స్థాయి ధర్మాసనం సమావేశం నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొనుగోళ్లకు సంబంధించి అక్టోబర్ 16వ తేదీన వెలువరించిన టెండర్ జారీని నిలిపివేశారు. ఈ మేరకు డిసెంబర్ 16వ తేదీన సవరణ ప్రకటన వెలువడిందని లోక్‌పాల్ వర్గాలు ఇప్పుడు తెలిపాయి.

# పొట్టేల్ ఫైట్స్ నేపథ్యంలో 'జాకీ'



పీకే7 స్టూడియోస్ నిర్మిస్తున్న కొత్త తమిళ సినిమా 'జాకీ'. ఈ సినిమా మధురై గ్రామీణ నేపథ్యంలో రూపొందింది. చెన్నైలో జరిగిన వీధి తిరువిళా–13వ ఎడిషన్ కార్యక్రమంలో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. 2021లో వచ్చిన 'మడ్డి' సినిమా తర్వాత పీకే7 స్టూడియోస్ మరోసారి దర్శకుడు డా.ప్రగభల్‌తో కలిసి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. ప్రేమ కృష్ణదాస్, సి. దేవదాస్, జయ దేవదాస్ నిర్మాతలు. ఈ చిత్రంలో యువన్ కృష్ణ, రిదాన్ కృష్ణాస్, అమ్ము అభిరామి ప్రధాన పాత్రల్లో నటించారు. శక్తి బాలాజీ కి సంగీతం అందించారు. మధురై నేపథ్యంలో సాగే ఈ కథ గ్రామాల్లో జరిగే సంప్రదాయ పొట్టేలు పోరాటం చుట్టూ తిరుగుతుంది. ఈ పోరాట సన్నివేశాలు అన్ని సహజంగా తెరక్కించడానికి మూడు సంవత్సరాల పాటు ఆ ప్రాంతంలోనే చిత్ర బృందం చాలా కృషి చేసి నేటివిటీ మిస్ అవ్వకుండా ఈ సన్నివేశాలు చిత్రీకరణ జరిపారు. నటీనటులు కూడా నిజమైన పొట్టేలుతో శిక్షణ తీసుకొని నటించడం విశేషం. ఈ సినిమా ద్వారా గ్రామీణ జీవితం, ప్రజల భావోద్వేగాలు, సంప్రదాయ క్రీడను సహజంగా ప్రేక్షకులకు చూపించనున్నారు. టీజర్ విడుదలతో ఈ సినిమా ప్రయాణం మొదలైంది. మరిన్ని విషయాలు త్వరలోనే వెల్లడిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

# 'జన నాయకుడు'లో 'భగవంత్ కేసరి'
## ట్రైలర్‌లో ఇవి గమనించారా?



ఇప్పటివరకూ ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కాస్త కష్టమే. కానీ, 'జన నాయకుడు' ట్రైలర్ వచ్చేసింది. చాలా విషయాల్లో స్పష్టత తెచ్చింది. ఇంకా చాలా విషయాలను దాచి పెట్టింది. మొత్తంగా చూస్తే, ఇది బాలకృష్ణ– అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన 'భగవంత్ కేసరి' మూవీకి రీమేకే. అందులో ఎలాంటి అనుమానం లేదు. కాకపోతే, విజయ్ చివరి సినిమా కావడంతో, అభిమానులు మెచ్చేలా దర్శకుడు హెచ్.వినోద్ చాలా మార్పులు చేసినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఇక్కడ బాలకృష్ణ, శ్రీలీల, అర్జున్ రాంపాల్ ఉన్నట్లే.. అక్కడ విజయ్, మమతి బైజు, బాబీ దేఓల్ ఉన్నారు. విజ్జి (శ్రీలీల) తండ్రి కోరిక మేరకు ఆమెను ఆర్మీలో చేర్చడమే భగవంత్ కేసరి (బాలకృష్ణ) ప్రథమ కర్తవ్యం. ఆమెని ఓ సింహంలా తలఅబశ్రీశ్రీయారు చేయాలఅబశ్రీశ్రీని చూస్తాడు. ఈ క్రమంలో రాహుల్ సాంఘ్వీ (అర్జున్ రాంపాల్)తో యుద్ధం. 'జన నాయకుడు' లోనూ అంతే విజ్జి (మమితబైజు)ను ఆర్మీలో చేర్చడమే లక్ష్యంగా దళపతి (విజయ్) శిక్షణ ఇస్తాడు. రెండింటిలోనూ హీరో జైలుకు వెళ్తాడు. ఆ సీన్స్ కామన్‌గా ఉన్నాయి. 'భగవంత్ కేసరి'లో ఓ హైఓల్టేజ్ యాక్షన్ స్వీన్స్‌తో ఇంటర్వెల్ బ్యాంగ్ పడుతుంది. ఇందులో అలాంటి సన్నివేశమే ఉంది. ఆ ఫ్యాక్టరీ చూడవచ్చు. ఇక్కడి వరకూ రెండు సినిమాలకు సంబంధించిన కథ, థీమ్ ఒకేలా ఉన్నాయి. కానీ, బాబీ దేఓల్ పాత్ర రంగ ప్రవేశంతో సినిమా టోన్ మారిపోయింది. బాబీ ప్లాన్ ఓ–ఎం ఏంటి?'ఇప్పటి నుంచి 30వ రోజున ఇండియా నా కాళ్ల ముందు ఉంటుంది. ప్లాన్ ఓ.ఎం. అమలు చేస్తా' అంటాడు బాబీ దేఓల్. భగవంత్ కేసరి నుంచి 'జన నాయకుడు'ని వేరు చేసేది బహుశా ఇదే కావచ్చు.

ఇక్కడి నుంచి ప్రకాశ్‌రాజ్, సునీల్, ప్రియమణి ఇలా కొత్త పాత్రలు తెరపై కనిపించాయి. రైట్ లాంచర్లు, డ్రోన్స్‌తో ఫైట్స్ ఇలా సినిమాలో ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్‌ను కూడా జోడించినట్లు తెలుస్తోంది. అప్పటివరకూ తన కూతురు విజ్జి సమస్య.. కాస్త దేశ సమస్యగా మారుతుంది. ఇక్కడి నుంచే రాజకీయ కోణాన్ని స్పృశిస్తూ సన్నివేశాలను తీర్చిదిద్దాడు హెచ్.వినోద్. ఇది పూర్తిగా విజయ్ రాజకీయ జీవితానికి మరింత ఉపయోగపడేలా మెరుగులు పెట్టినట్లు అర్థమవుతోంది. మారిన విజయ్ క్రేజీ డైలాగ్..'ప్రజలకు మంచి చేస్తానంటూ ఇందులోకి రాకు. నిన్ను నువ్వు కాపాడుకుని పారిపో' అంటూ బాబీ వార్నింగ్ ఇచ్చే సీన్ ఉంది. ఈ సన్నివేశం నుంచి సినిమా పూర్తిగా విజయ్‌ను ఎలివేట్ చేస్తూ సాగేలా హెచ్.వినోద్ తీర్చిదిద్ది ఉంటారు. 'అర్హతలేని వాళ్లంతా కలిసి నిలబడ్డారు.

వాళ్లు గెలవకూడదు' అంటూ సంభాషణలు కూడా వినిపిస్తున్నాయి. సాధారణంగా విజయ్ సినిమాల్లో ఒక క్రేజీ డైలాగ్ ఉంటుంది. అదే 'ఐయామ్ వెయిటింగ్'. కానీ, ఈ సారి ఆ డైలాగ్‌ను పూర్తి రాజకీయ కోణంలో మార్చి చెప్పారు. 'నిన్ను నాశనం చేస్తాను. అవమానం చేస్తాను. ఎవడు చెప్పినా సరే.. తిరిగి వెళ్లే ఐడియానే లేదు.. ఐయామ్ కమింగ్' అంటూ విజయ్ చెప్పే పంచ్ డైలాగ్ చూస్తే, 'భగవంత్ కేసరి'ని ఎలా మార్చారో అర్థం చేసుకోవచ్చు. సినిమా కథ విషయంలో ఒక స్పష్టత వచ్చినా, విజయ్ అభిమానుల ఆకలి తీర్చడానికి ఇంకా చాలా స్టఫ్ అట్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఫుల్ క్లారిటీ రావాలంటే జనవరి 9వ తేదీ వరకూ వేచి చూడాల్సిందే.. అప్పటి వరకూ సినీ అభిమానులు 'వెయిటింగ్..'

# 'టాక్సిక్'లో నయనతార..
## ఆకట్టుకుంటోన్న లుక్



: యశ్ (ఘింప్త) హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్‌ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ కనిపించారు. అంతటా లాభం.. అక్కడ మాత్రం 'ధురంధర్'కు రూ.90 కోట్లు నష్టంఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లు ఉన్నట్లు మొదటినుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్‌లను వరుసగా విడుదల చేసింది. కియారా ఆడ్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## మెగా రైడ్‌లా
# ఉండే సినిమా



చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో రూపొందిన చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'. సంక్రాంతి ఉత్సాహాన్ని మరింత పెంచుతూ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు.ఇది అత్యంత క్రేజీ కాంబినేషన్‌లలో ఒకటి. మేకర్స్ తిరుపతిలో సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ,'చిరంజీవిని నేను ఎలా చూపించాలి అనుకుంటున్నానో, ఆయన నాకు ఎలా ఇష్టమో, ఆయనలో నాకు ఏం నచ్చుతాయి అనే ఆలోచనతో ఈ కథని రాసుకున్నాను. దానికి తగ్గ అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి. ఈ ట్రైలర్‌లో చూసింది జస్ట్ గ్లింప్స్ మాత్రమే. సినిమా చూసిన తర్వాత ఒక టైం మిషన్ ఎక్కి ఒక రౌండ్ వేసి వస్తారు.అది మాత్రం గ్యారెంటీ. చిరంజీవి 'లీడర్ రాజు, ఆటో జానీ.. 'ఇలాంటి క్యారెక్టర్స్‌లో ఆయన మనకు విపరీతంగా నచ్చుతారు. నేను ఆ అలాంటి బేసిస్‌లోనే ఈ శంకర వరప్రసాద్ క్యారెక్టర్ రాసుకోవడం జరిగింది. చిరంజీవి గారిలో ఉన్న ఫన్ టైమింగ్ నేచురల్ ఎక్ప్రెషన్స్ ఈ సినిమాలో అద్భుతంగా ఎక్స్‌ప్లోర్ చేశాం. నేను రాసిన దాని కంటే చిరంజీవి దాన్ని వంద రెట్లు అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో ప్రజెంట్ చేశారు. 'సంక్రాంతికి వస్తున్నాం' నా_రీర్‌లో స్పెషల్ ఫిలిం. ఇది నా నాలుగో సంక్రాంతి సినిమా. తప్పకుండా మళ్ళీ మీ ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నాను.



# సరికొత్త ప్రేమకథ చిత్రం

భిన్న పాత్రలతో విలక్షణ నటుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న చైతన్యరావు మాదాడి కథనాయకుడిగా రూపొందుతున్న రా అండ్ రూటెడ్ ఫిల్మ్ 'దిల్ దియా' ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్‌లైన్_.క్రాంతి మాధవ్ దర్శకత్వంలో ఈచిత్రాన్ని శ్రియాస్ చిత్రాస్, ఎ. పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేసి, చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈ సినిమా భావోద్వేగాలు, వ్యక్తిగత సంబంధాల మధ్య వచ్చే సంఘర్షణలను చూపించే ట్రెండింగ్ డ్రామాగా ఉండబోతుంది._. క్రాంతి మాధవ్ ఇప్పటి వరకు చేసిన భావోద్వేగాత్మక సినిమాల ప్రయాణానికి కొనసాగింపులానే ఉంటుంది. ఆయన తన సినిమాల్లో ఎమోషన్స్‌లో డెప్త్‌తో పాటు బలమైన కథలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. ఆయన తెరక్కించిన 'ఓనమాలు, మళ్లీ మళ్లీ ఇది రాని రోజు, వరల్డ్ ఫేమస్ లవర్' వంటి సినిమాలను గమనిస్తే.. ప్రేమ, మనసుల్లోని భావాలు, అంతర్గత సంఘర్షణలు పాత్రల రూపంలో స్పష్టంగా కనిపిస్తాయి. ఈ సినిమా ఈ ఏడాది వేసవిలో థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. యువతను దృష్టిలో పెట్టుకొని, లోతైన భావోద్వేగాలతో కూడిన ప్రేమకథగా ఈ మూవీ రూపొందుతోంది.౧

ఆధునిక సంబంధాలను నిజాయితీగా, ఎలాంటి ఫిల్టర్ లేకుండా చూపించేలా సినిమా రూపొందుతోంది. ఇరా, సఖి, జెస్సీ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రానికి సహ నిర్మాత : శ్రీకాంత్ వి, సినిమాటోగ్రఫీ : పి.జి.విందా, సంగీతం : ఫణి కళ్యాణ్‌చ, ఎడిటర్ : రా–షా (రవి–శశాంక్), ప్రొడక్షన్ డిజైనర్ : చిన్నా.

# అలరిస్తూనే ఆలోచింపజేస్తుంది



త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ, అనీష్ కురువిల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హౌమ్'. మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించారు. సిహెచ్.వి.ఎస్.ఎన్.బాబ్జీ సమర్పణలో లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అరవింద్ మండెం నిర్మించారు. ఈ చిత్ర టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. హీరో త్రిగుణ్ మాట్లాడుతూ,' మోడరన్ లైఫ్, పాత పద్ధతిలో ఉన్న వ్యవసాయాన్ని ఎలా కలపొచ్చు అనేది ఈ సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించారు.మనమందరం కూడా వ్యవసాయం నుంచే వచ్చాం. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే అన్ని తరాలు కూడా వ్యవసాయం నుంచే వచ్చాయి. వ్యవసాయం గురించి ఇంపార్టెంట్ విషయాలు మాట్లాడుతూనే సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. త్వరలోనే రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తాం' అని అన్నారు.'వ్యవసాయం చేసే విధానంలో మార్పు రావాలి.. ఈ ఆలోచనతో చేసిన కథ. చాలా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ హత్తు కునేలా వుంటుంది. బాబ్జి చాలా మంచి మనిషి. ఈ సినిమా మొదలైనప్పటి నుంచి ఎండ్ కార్డ్ వరకు మీ మొహంలో చిరునవ్వు ఎక్కడికి పోదు.

ఈ సినిమా ఆనందంపజేస్తుంది, ఆలోచింపచేస్తుంది. సినిమా చూసిన తర్వాత అందరూ కూడా చిరునవ్వుతో బయటకు వస్తారు' అని డైరెక్టర్ మధుదీప్ చెప్పారు. ప్రొడ్యూసర్ అరవింద్ మాట్లాడుతూ,'ఇది ఒక ఇంపార్టెంట్ కంటెంట్ ఉంటూనే హైలీ ఎంటర్‌టైనింగ్‌గా ఉండే సినిమా. అద్భుతమైన ఎంటర్టైన్మెంట్ ఉంటూనే మీనింగ్ ఫుల్ మెసేజ్ కూడా ఉంటుంది' అని తెలిపారు. 'సినిమా అద్భుతంగా వచ్చింది. ఇది మామూలు సినిమా కాదు. టీజర్ శాంపిల్ మాత్రమే. ట్రైలర్ అదిరిపోతుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు అద్భుతంగా ఎంజాయ్ చేసే సినిమా ఇది' అని సమర్పకుడు బాబ్జి చెప్పారు.

## 'సైక్ సిద్ధార్థ'కి అద్భుత స్పందన



హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించారు.ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథనాయికగా నటించారు. సురేష్ ప్రొడక్షన్ ద్వారా ఈనెల 1న గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకొని, ఫ్లస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.ఈ సందర్భంగా మేకర్స్ న్యూ ఇయర్ బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో శ్రీ నందు మాట్లాడుతూ,'ఈరోజు కోసమే 18 ఏళ్లుగా ఎదురు చూశాను.ఒక బ్లాక్‌బస్టర్ పోస్టర్‌తో మీ అందరి ముందు మాట్లాడాలని, ఫ్లస్ ఇచ్చిన డైరెక్టర్‌కి థ్యాంక్స్ చెప్పాలని ఎదురు చూశాను. నేను ఎన్నో సినిమాలు చేశాను. కానీ సురేష్ బాబు దగ్గరికి వెళ్లలేదు. ఈ సినిమా వెళ్లిందంటే కారణం డైరెక్టర్ వరుణ్ విజన్. ఈ సినిమా_క్రెడిట్ అంతా వరుణ్‌కే దక్కుతుంది. సినిమా హౌస్‌ఫుల్‌గా రన్ అవుతుంది. థియేటర్‌లో ఒక మాస్ సినిమాని ఎంజాయ్ చేస్తున్నట్టుగా చూస్తున్నారు. ఈ సినిమాని ఇంత గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తున్న ఆడియన్స్ అందరికీ థ్యంక్యూ సో మచ్. ఈ సినిమాకి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి' అని తెలిపారు.

# మధురమైన మెలోడీ..



అర్జున్ రెడ్డి, యానిమల్ పాన్ ఇండియా హిట్స్ తో పాటు నేషనల్ అవార్డ్ అందుకున్న హర్షవర్దన్ రామేశ్వర్ ... ఇప్పుడు మైథలాజికల్ జానర్ లో రూపొందుతున్న 'త్రికాల' సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్ ప్రధాన పాత్రల్లో మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధిక శ్రీనివాస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా యాలో ఈ గుబులే ఎలో పాటని రిలీజ్ చేశారు. ఈ పాటలో హర్షవర్ధన్ రామేశ్వర్ స్టైల్‌తో పాటు మెలోడీని అద్భుతంగా బ్యాలెన్స్ చేశాడు. ఇక అనురాగ్ కులకర్ణి వాయిస్ ఈ పాటకి ప్రాణం పోసింది అని చెప్పాలి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు రానుంది.

## నవాబ్ పేట మల్లన్న కళ్యాణ మహోత్సవంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు

**ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రమైన మెదక్ నవాబ్ పేట శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవాబ్ పేట గొల్ల కురుమ సంఘ సభ్యులు, కాలనీవాసులు ఈ జాతర పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీస్తుళ్తానని ఆయన అన్నారు. మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యం గౌడ్, నవాబ్ పేట గొల్ల కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో అనుబంధ సంస్థ టీపీఎస్ ఫోరం ఉద్యమించాలి

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంతనరేందర్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో అనుబంధ సంస్థ అయిన టీపీఎస్ ఫోరం కృషి చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జేసినగేష్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ, టీఎన్జీవో సంఘం అనేది ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే సంస్థ అన్నారు.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే సంఘమే టీఎన్జీవో అని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ కార్యదర్శులు వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు, పనిభారం, సాంకేతిక సమస్యలు, పరిపాలనా పరమైన అడ్డంకులు తదితర అంశాలపై మెదక్ జిల్లా టీపీఎస్ ఫోరం సంఘం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. .

## మౌళిక వసతుల బలోపేతానికి

# గ్రామసభలో తీర్మానాలు

- నీలోజిపల్లి గ్రామాభివృద్ధికి గ్రామసభ గ్రీన్ సిగ్నల్
- నీలోజిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం
- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రజల పలు సమస్యల పరిష్కార దిశగా కీలక తీర్మానాలు చేయడం జరిగిందని సర్పంచ్ అనుముల భాస్కర్ వెల్లడించారు. గ్రామసభలో ఛత్రపతి శివాజీ విగ్రహం పక్కన బస్ షెల్టర్ నిర్మాణం కోసం స్థలం కేటాయించడం, గ్రామంలో వీధిలైట్లు, హై మాస్ లైట్లు ఏర్పాటు చేయడం, పర్యావరణానికి ప్రమాదకరమైన కోనో కార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే నూతన మొక్కలను నాటడం వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. అలాగే ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం చేపట్టని అర్హులైన వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు పర్మిషన్లు ఇవ్వాలని, పశువుల షెడ్ల వద్ద చెడిపోయిన బోర్లను మరమ్మతులు చేపట్టాలని పాలకవర్గం సభ్యుల సమక్షంలో నిర్ణయం తీసుకొని తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకొని ఈ తీర్మానాలు చేశామని తెలిపారు. మౌళిక సదుపాయాల మెరుగుదలతో పాటు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, ప్రజలుఉపాలకవర్గం సమన్వయంతో నీలోజిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీస్తుళ్లేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.

# ఆయుర్వేద చరిత్రలో సరికొత్త అధ్యాయం

## హైదరాబాద్‌లో ఃఔషధ మొక్కల అవగాహన సదస్సుః దిగ్విజయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారతీయ ప్రాచీన వైద్య విధానమైన ఆయుర్వేదానికి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా హైదరాబాద్‌లోని ఃమూలికావనంః వేదికగా ఆదివారం నిర్వహించిన ఁఆయుర్వేద ఔషధ మొక్కల అవగాహన సదస్సుఁ అపూర్వ విజయాన్ని అందుకుంది. ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం, మరికొన్ని అనుబంధ సంఘాల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, పరంపర వైద్యుల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వక్తలు కొనియాడారు.

### మూలికల గుర్తింపుపై ప్రత్యేక ప్రదర్శన

### ప్రధాన ఆకర్షణగా వర్ణ చిత్రాలు

ఈ సదస్సులో ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సింహాచలం లక్ష్మణస్వామి స్వయంగా రూపొందించిన 200కు పైగా భారీ వర్ణ చిత్రాల ప్రదర్శన, మరొక 100 అరుదైన మొక్కల చిత్రపటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

క్షేత్రస్థాయిలో మొక్కలను ఎలా గుర్తించాలో, వాటి ఔషధ గుణాలు ఏమిటో కళ్ళకు కట్టినట్లు వివరించిన ఈ చిత్ర ప్రదర్శన చూసి వందలాది మంది వైద్యులు, విద్యార్థులు ఆశ్చర్యచకితులయ్యారు.

### ఆయుర్వేద పరంపర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

సదస్సులో భాగంగా ఆయుర్వేద విజ్ఞానాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో రూపొందించిన ఃఆయుర్వేద పరంపర 2026ః ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. 6 పేజీలతో, అత్యంత నాణ్యమైన వర్ణ చిత్రాలతో కూడిన ఈ క్యాలెండర్ ఆయుర్వేద జీవన విజ్ఞానానికి ప్రతీకగా నిలుస్తుందని అతిథులు



అభిప్రాయపడ్డారు.

### విశిష్ట అతిథిగా డాక్టర్ రామచంద్ర రావు కు సంఘంలో సభ్యత్వం

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సిద్ధార్థ యోగ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ రామచంద్ర రావు మాట్లాడుతూ ఆయుర్వేద పరంపర వైద్యం మరుగున పడకుండా లక్ష్మణస్వామి చేస్తున్న కృషిని అభినందించారు. తాను కూడా పరంపర వైద్యుల వెంటే ఉంటానని ప్రకటిస్తూ, వేదికపైనే ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం ప్రాథమిక సభ్యత్వం తీసుకోవడం అందరిలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.

### ముగ్గురు నేతల కృషితో చైతన్యం ఉ రఫియుద్దీన్ కి సన్మానం

ఆయుర్వేద, యూనానీ ఇతర వైద్య విధానాల పట్ల పూర్తి అవగాహన కల్పించడంలో మూడు ప్రధాన సంఘాలు కలిసి పనిచేయడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహణలో అహర్నిశలు శ్రమించిన ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్



వ్యవస్థాపక అధ్యక్షుడు సింహాచలం లక్ష్మణ్ స్వామి

వ్యవస్థాపకులు ఎం.డి. రఫియుద్దీన్ ని లక్ష్మణస్వామి ఘనంగా సన్మానించారు. అనంతరం రఫియుద్దీన్ తన ఉత్తేజిత ప్రసంగంతో అందరినీ అలరించారు.

### పాల్గొన్న ప్రొఫెసర్లు, విద్యార్థులు, వైద్యులు

తెలంగాణ మెడిసినల్ ప్లాంట్ బోర్డు అధికారుల ప్రత్యేక అనుమతితో జరిగిన ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుండి వందలాది మంది ప్రొఫెసర్లు, ఆయుర్వేద విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు తరలివచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్లాంట్ బోర్డు తరపున, సంఘం తరపున పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. నిశ్శబ్దంగా గంటల తరబడి తరగతులకు హాజరై జ్ఞానాన్ని స్వీకరించిన వైద్యుల క్రమశిక్షణను నిర్వాహకులు కొనియాడారు.

### త్వరలో ఃవన కళ్యాణంః ఉ డా. సింహాచలం లక్ష్మణస్వామి

ఈ కార్యక్రమ విజయంపై డాక్టర్ సింహాచలం లక్ష్మణస్వామి స్పందిస్తూ ఁఇది ఒక వ్యక్తి విజయం కాదు, ఆయుర్వేద పరంపర శక్తి. సహకరించిన అధికారులకు, పెద్దలకు ధన్యవాదాలు. త్వరలోనే దీనికంటే భారీ ఎత్తున రైతులు, వైద్యుల భాగస్వామ్యంతో ఃవన కళ్యాణంః అనే అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాంఁ అని ప్రకటించారు.

ప్రాచీన వైద్య విధానం గ్రామగ్రామానికి చేరినప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, ఆ దిశగా తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్ రూ.26,183 నగదు స్వాధీనం

**జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట పోలీస్ సిబ్బంది కలిసి జూదంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది: దాదిగారి కృష్ణగౌడ్, పుట్టి బాగయ్య, వగ్గు యాదయ్య, మెగావత్ కిషన్, నీరుడి లక్ష్మణ్. అదేవిధంగా పేకాటలో పాల్గొని పరారైన వ్యక్తులు:గుండమ్మ సాయిలు, పుట్టి బండాల సత్యనారాయణ,బెస్త వెంకటేశం,బుద్ధి సాయమ్మ,కర్రె సాయమ్మ సాయిలు,కోలా ధన్సింగ్.జూదం ఆడుతున్న ప్రదేశం నుండి మొత్తం రూ.26,183/- నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. పరారైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ - జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానీదే ఏదీ ఊరికే




రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే

# వెనిజులాపై అమెరికా దాడిని ఖండించండి

**అమెరికా యుద్ధోన్మాద చర్యలు ప్రపంచ శాంతికి ముప్పు**

**వెనిజులా దేశ అధ్యక్షులు నికోలస్ మధురో అతని భార్యను తక్షణమే విడుదల చేయాలి**

**మెదక్ లో స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద వెనిజులా పై దాడిని ఖండిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన**

**సిపిఎం జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) వెనిజులాపై అమెరికా దాడిని ఖండించాలని, ప్రపంచ బందిపోటులాగా అమెరికా వెనెజులా మీద అమానుషంగా విరుచుకు పడి దురాక్రమణ దాడి చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ తీవ్రంగా ఖండించారు. తన పెత్తనాన్ని నిలబెట్టుకునేందుకు ముఖ్యంగా ఆయిల్ కంపెనీల ఒత్తిడికి లొంగి వాళ్ల ప్రయోజనాల కోసం ఈ రోజు వెనుజులా మీద అమెరికా దాడి చేసిందన్నారు. అమెరికా యుద్ధోన్మాద చర్యలతో ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈరోజు మెదక్ లో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద వెనిజులపై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ వెనిజులా దేశ అధ్యక్షులు నికోలస్ మధురో అతని భార్యను తక్షణమే విడుదల చేయాలన్నారు.

ప్రపంచం యావత్తు ఈ దాడిని ముక్తకంఠంతో ఖండిస్తుందని పేర్కొన్నారు. ఒక సార్వభౌమత్వ దేశం మీద, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు మదురో ఆయన కుటుంబాన్ని అక్రమంగా నిర్భందించి అమెరికాకు తరలించడాన్ని తప్పుబట్టారు. వీరిపై విచారణ చేసి శిక్షస్తామనే హక్కు అమెరికాకు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

అమెరికా ఏమైనా ప్రపంచ పోలీసా, లేక ప్రపంచ రాజ్యాధిపతా, ఈ అహంకార పూరితమైన దోరణిని యావత్ ప్రపంచం ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ పేరుతో ఈ చర్యకు పాల్పడినట్లు అమెరికా చెబుతుందని, ఐక్య రాజ్య సమితి విడుదల చేసిన డ్రగ్స్ సరఫరా చేసే దేశాల జాబితాలో వెనుజులా లేదన్నారు. ఈ విషయం అన్ని దేశాలకు తెలుసని చెప్పారు. అయినప్పటికీ డ్రగ్స్ పేరుతో దాడి చేయడానికి ప్రధానమైన




కారణం ప్రపంచంలోనే 17 శాతం ఆయిల్ నిక్షపాలు, బంగారం, గ్యాస్ నిక్షపాలు వెనుజులాలో ఉండటంతో ఈ సహజ సంపదపై ఆధిపత్యాన్ని కోల్పోయిన అమెరికా కంపెనీలు తిరిగి ఆ పెత్తనాన్ని సాధించడానికే, అమెరికా ఈ అక్రమదాడికి పాల్పడినట్లు వెల్లడించారు. దీనిని ప్రపంచ దేశాలైన రష్యా, చైనా, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్ వంటి దేశాలన్నీ ఖండిస్తున్నా సరే మన పాలకులు మాత్రం మౌనంగా ఉన్నారని తెలిపారు. ఇది దేశానికే సిగ్గు చేటైన విషయమని పేర్కొన్నారు. దేశ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఈ దాడిపై నోరు తెరవలేదన్నారు. బహుశా ట్రంప్ కు, అమెరికాకు వ్యతిరేకంగా మాట్లాడితే వీళ్లను కూడా జైలులో పెడతారనే భయం వాళ్లను పీడిస్తున్నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఇంత బలహీనమైన, అవకాశవాద విధానాలు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ఈ దుర్మార్గమైన, దురాక్రమణ దాడిని ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. మల్లేశం, జిల్లా కమిటి సభ్యులు సంతోష్, అజయ్ నాయకులు అశోక్, గణేష్, చింటూ, మురారి, అశోక్, నర్సింలు, బిక్షపతి, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వ్యక్తులతో వసూల్ దందా.?

- సరూర్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో ప్రైవేటు వ్యక్తుల హల్చల్
- ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ కనుసైగల్లో వ్యవహారం
- ఉన్నత అధికారుల మౌనం వెనుక మామూళ్లే కారణమా.?
- ప్రజల ఫిర్యాదులు చేసిన స్పందించని జోనల్ కమిషనర్లు






ఎల్బీనగర్ (ప్రశ్న న్యూస్) అక్రమ నిర్మాణాలు ఒక సామాజిక సమస్య నేటి వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న నగరాలలో అక్రమ నిర్మాణాలు ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా, పట్టణ ప్రణాళిక నిబంధనలను అతిక్రమించి నిర్మించబడిన కట్టడాలను కట్టడి చేయడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. అధికారుల అవినీతి తో గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో విస్తృతంగా కనిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా భూమి విలువలు పెరగడం, నివాస అవసరాలు అధికమవడం, చట్టాలపై అవగాహన లేకపోవడం, కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారహిత్యం, డబ్బు పై వ్యామోహం, అవినీతి వంటి అంశాలు ప్రధాన కారణాలు. కొందరు సొంత లాభాల కోసం రోడ్లు, కాలువలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి భవనాలు నిర్మిస్తుంటే అధికారులు లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. ఈ అక్రమ నిర్మాణాల వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతిని వర్షాకాలంలో వరదలు రావడం, ట్రాఫిక్ సమస్యలు పెరగడం, విద్యుత్, నీటి సరఫరాలో అంతరాయాలు కలగడం వంటి సమస్యలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తీవ్రంగా ఏర్పడుతున్నాయి.

### ప్రైవేటు వ్యక్తులతో వసూల్ దందా.?

సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ నందు ప్రైవేటు వ్యక్తులతో వసూల్ దందా చేయిస్తున్నారని టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ఏసీపీ లపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు వసూల్ దందాను డిప్యూటీ కమిషనర్లు కూడా ప్రోత్సహిస్తున్నారని ఎవరి వాటాలు వారికి రావడంతో అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నాయి. ఏసీబీ అధికారులకు మీడియాకు దొరకకుండా ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని వసూలు చేస్తున్నారు అంటే ఎంత భారీ స్థాయిలో అక్రమాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహిస్తున్నారో జిహెచ్ఎంసి కమిషనర్కే తెలియాలి. దాదాపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న అన్ని సర్కిల్లో టౌన్ ప్లానింగ్ విభాగమునందు ప్రైవేటు భక్తులతో నోటీసులు జారీ చేయించడం అక్రమ నిర్మాణాలను గుర్తించి నిర్మాణదారులను భయాందోళనకు గురి చేయడం డబ్బులు వసూలు చేయడం వీళ్ళ పనిగా పెట్టుకున్నారు. ఇదే అదనుగా వసూలు రాయిల్లు ఎవరి మాట లెక్కచేయడం లేదు ఎందుకంటే అధికారులు బినామీగా ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు కావడంతో కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయారు పత్రికలో కథనాలు వచ్చిన వీళ్ళని తొలగించడంలో ఉన్నత అధికారులు కూడా మౌనం వహించడం పలు అనుమానాలకు కారణమవుతుంది. ఇప్పటికైన జోనల్ కమిషనర్లు సర్కిల్ లలో ప్రైవేటు వ్యక్తులతో వసూలు దందా చేయిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటారో.? లేదో.?

### భద్రత ప్రమాణాలు లేకుండా జోరుగా అక్రమ నిర్మాణాలు..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఆరు అంతస్తుల వరకు అక్రమ అపార్ట్మెంట్లు కట్టి అమ్ముకుంటున్నారు వీటికి కూడా ఎస్ ఆర్ ఓ లు రిజిస్ట్రేషన్లు చేయడం విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు ఇవ్వడం జలమండలి అధికారులు తాగునీరు డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వడం చూస్తుంటే ఈ అక్రమ నిర్మాణాల మాఫియా గా మారి అధికారులకు డబ్బు దాహం చూపించి ప్రభుత్వ నియమ నిబంధనలు బుట్ట దాఖలు చేస్తున్నారు. అంతేకాకుండా, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల భవనాలు కూలిపోవడం వంటి ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలు పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. చెరువులు, వాగులు, పచ్చని ప్రాంతాలు ఆక్రమించబడటం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. దీని ఫలితంగా భవిష్యత్తులో నీటి కొరత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. ఈ సమస్యను నివారించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై సకాలంలో దాడులు చేయడం, కూల్చివేతలు నిర్వహించడం, చట్టాలను కఠినంగా అమలు చేయడం అవసరం. అలాగే ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం కూడా ఎంతో ముఖ్యము. కోర్టులను తప్పుదోవ పట్టించి స్టేలు తీసుకువస్తున్నారు. వాటిని తొలగించడంలో మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకొని తొలగించకుండా మౌనంగా ఉండిపోతున్నారు. ప్రజలు కూడా తమ స్వలాభాన్ని పక్కన పెట్టి, సమాజ హితం కోసం నిబంధనలు పాటించాలి.మొత్తంగా అక్రమ నిర్మాణాలు సమాజ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రభుత్వ పాలకులు, అధికారులు అందరూ కలిసి బాధ్యతగా వ్యవహరిస్తేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

# బీఆర్ఎస్‌లో బ్లోఅవుట్

## కవిత పార్టీతో ఎంత నష్టం.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కళ్ల ముందే విచ్ఛిన్నమవుతుంది. ఆయన కూడా చూసీ చూడనట్లు ఊరుకున్నందునే ఇంతటి అనర్థమని చెప్పకతప్పదు. తండ్రిగా, పార్టీ అధినేతగా కేసీఆర్ నేతలను సముదాయించాల్సిన కేసీఆర్ ఫాం హౌస్ లో మఠం వేసుకుని కూర్చుండటంతోనే పరిస్థితి ఇంత వరకూ వచ్చింది. తన కుమార్తె కల్వకుంట్ల కవిత అసంతృప్తితో ఉందని కేసీఆర్ కు తెలుసు. కానీ ఆయన పిలిచి మాట్లాడే ప్రయత్నం చేయలేదు. అదే సమయంలో కవిత రాసిన లేఖ కూడా బహిర్గతం కావడంతో ఆమె ఒకింత ఆగ్రహానికి గురయ్యారు. అప్పటికైనా తన కుమార్తె కల్వకుంట్ల కవితను తన వద్దకు పిలుచుకుని జరుగుతున్న విషయాలను వివరించి ఆమెకు సర్ది చెబితే పరిస్థితి చేయదాటి పోయేది కాదు.

**- ఆదిలోనే తుంచి ఉంటే..**

కానీ కేసీఆర్ మౌనమే ఇన్ని అనర్థాలకు మూలకారణమని చెప్పకతప్పదు. తన కుమార్తెను చూసీ చూడనట్లు పట్టించుకోకపోవడం, పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో ఆమె వీధుల్లోకి వచ్చి పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారు. పార్టీ నేతలపై విమర్శలు చేసినా అది కేసీఆర్ పై చేసినట్లే. ముఖ్యమంత్రిగా పదేళ్ల పాటు కేసీఆర్ ఏం చేస్తున్నారని ప్రజలు ఖచ్చితంగా భావిస్తారు. అల్లుడి హరీశ్ రావుతో పాటు తన మరో బంధువు సంతోష్ రావును సంతోష పెట్టాలనుకున్నారే కానీ కుమార్తెను ఓదార్చాలన్న భావన గులాబీ బాస్ లో కలగలేదు. దీంతో కవిత ఇప్పుడు అన్ని రకాలుగా పార్టీని డ్యామేజీ చేస్తున్నారు. ప్రత్యర్థులు చేసే విమర్శలు వేరు కల్వకుంట్ల కుటుంబంలో ఒక సభ్యురాలు చేసే విమర్శలకు చాలా తేడా ఉంటుంది.

**- మౌనమే కారణం..**

ఎంత మర్చిపోవాలన్నా కల్వకుంట్ల కవిత ఊరుకునేటట్లు కనిపించడం లేదు. ఆమెతెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతుందని ప్రకటించారు. తెలంగాణ రాజకీయాల్లో రాజకీయ శూన్యత ఉందని, త్వరలోనే మరొక కొత్త రాజకీయ వేదిక ఏర్పాటు కానుందని కల్వకుంట్ల కవిత తెలిపారు.యువత కోసం కొత్త రాజకీయ వేదిక రాబోతుందని కల్వకుంట్ల కవిత చెప్పారు. తెలంగాణలోని బలహీన, బడుగు, మైనారిటీ వర్గాల కోసం ఈ రాజకీయ వేదికను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఉద్యమకారులతో పాటు అమరవీరుల కుటుంబాలు కూడా ముందుకు రావాలని కల్వకుంట్ల కవిత పిలుపు నిచ్చారు. కవిత వల్ల ఎవరికి లాభం అని చర్చించేకంటే కవిత పార్టీ పెట్టడం వల్ల కారు పార్టీకి చాలా వరకూ రాజకీయంగా నష్టంజరుగుతందన్నది మాత్రం వాస్తవం.

ఇదంతా కేసీఆర్ మౌనమే కారణమని చెప్పకతప్పదు. ఆయన జోక్యం చేసుకోకపోవడంతో కాంగ్రెస్ కు లాభం చేకూర్చే విధంగా తయారయిందని చెప్పక తప్పదు.

# మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు మర్యాద పూర్వక భేటీ

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను మారిషస్ అధ్యక్షుడికి వివరించారు. అలాగే, మారిషస్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజల యోగక్షమాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన ధరమ్ బీర్ గోకుల్, గతంలో చంద్రబాబు మారిషస్‌లో పర్యటించిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకే మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగానే ఆయన ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు.



## ఎంపీపీ ఎన్నికల్లో సైతం

# ప్రజాస్వామ్యం ఖూనీ

### - కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం



అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాధారణ ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎన్నికలను బలప్రదర్శన వేదికగా మార్చారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఉదయగిరి, రాయదుర్గం నియోజకవర్గాల్లో జరిగిన ఎంపీపీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలను ఉదాహరిస్తూ, కూటమి ప్రభుత్వ దురహంకారాన్ని, ప్రమాదకర స్వభావాన్ని ఈ పరిణామాలు బట్టబయలు చేస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో ఎంపీపీ ఎన్నికలో ఓటు వేసేందుకు వెళుతున్న తమ పార్టీ ఎంపీటీసీలను నడిరోడ్డుపై అడ్డగించి, దాడులకు పాల్పడ్డారని జగన్ ఆరోపించారు. ‹ఈ దాడిలో ఒక మహిళా ఎంపీటీసీ తీవ్రంగా గాయపడ్డారు. ఒక సభ్యుడిని కిడ్నాప్ చేశారు. మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటన్నింటి వెనుక ఉన్న ఏకైక ఉద్దేశం, వారు ఓటు వేయకుండా అడ్డుకోవడమే. భయాందోళనలు సృష్టించి, బలప్రయోగంతో వారి ఓటు హక్కును కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాతేయడానికి పథకం ప్రకారం ప్రయత్నించారు› అని జగన్ వివరించారు. ఈ అప్రజాస్వామిక చర్యల సమయంలో పోలీసులు టీడీపీకి కీలుబొమ్మల్లా వ్యవహరిస్తూ, అధికార పార్టీకి మద్దతు పలికారని ఆయన విమర్శించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహల్ మండలంలో కూడా ఇదే తరహా పరిస్థితి చోటుచేసుకుందని జగన్ పేర్కొన్నారు. ‹అక్కడ కూడా మా వైసీపీ ఎంపీటీసీలను నిర్బంధించి దూరంగా ఉంచారు. ఇంత జరుగుతున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండిపోయారు. వారి అండతోనే అక్కడ ఎంపీపీ ఎన్నికను బలవంతంగా పూర్తి చేశారు› అని ఆయన మండిపడ్డారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కిడ్నాప్ చేయడం, వారిపై దాడులు చేయడం, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వంలో సర్వసాధారణమైపోయాయని జగన్ విమర్శించారు. ‹దేశానికి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పే చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని అరాచక, ఆటవిక రాజ్యంగా మార్చినందుకు సమాధానం చెప్పాలి. ఒక చిన్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉందంటే, ఈ ప్రభుత్వం ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందో, ఎంత ప్రజాస్వామ్య వ్యతిరేకంగా మారిందో స్పష్టమవుతోంది› అని జగన్ వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్ నాయకులు

# అసెంబ్లీ నుంచి తోకముడిచారు

### - నిలదీస్తామని చెప్పి అసెంబ్లీ నుంచి జారుకుందని విమర్శ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ శాసనసభ్యులు తోక ముడిచారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని చెప్పిన ప్రతిపక్షం అసెంబ్లీ నుంచి జారుకుందని ఆయన ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీరాలు పలికారని అన్నారు. సభాపతిని అవమానపరిచేలా వారు వ్యవహరించినందుకు వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారని అన్నారు. కానీ ఇప్పుడు మాత్రం సభలో కనిపించడం లేదని విమర్శించారు. శాసనసభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ప్రతిపక్షనికి అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ బయట మాట్లాడటమేమిటని ఆయన ప్రశ్నించారు.

# పెరుగుతున్న చలిగాలులు

### - వారం రోజుల పాటు జాగ్రత్త



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని రోజులుగా కొంత తగ్గిన చలి తీవ్రత మళ్లీ పెరగుతుంది. రాబోయే వారం రోజుల పాటు (జనవరి 5 నుంచి 12 వరకు) ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీచే చలిగాలుల ప్రభావంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. డిసెంబరు తొలి వారంలో కనిపించిన చలి గాలుల తీవ్రత రానున్న వారం రోజుల్లో మరో సారి పునరావృతం కావచ్చని వాతావరణ శాఖ సూచనలు తెలిపింది. ప్రస్తుతం ఈశాన్య, తూర్పు దిశల నుంచి గాలులు వీస్తుండటంతో రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతోంది. రాబోయే ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని, ప్రస్తుతం ఉన్న చలి వాతావరణమే కొనసాగుతుందని అమరావతి వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొనగా, కొన్ని ప్రాంతాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

### చలి గరిష్ఠ స్థాయికి..

సంక్రాంతి పండుగ సమయానికి చలి గరిష్ఠ స్థాయికి చేరుతుందని అంచనా వేస్తున్నారు. జనవరి చివరి వారంలో నుంచి మాత్రమే ఎండ తీవ్రత క్రమంగా పెరిగి శీతాకాలం తగ్గుముఖం పడుతుందని తెలిపారు. పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇప్పటికే సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 11.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. పగటి వేళల్లో కూడా చలి ప్రభావం కనిపించనుంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 25 నుంచి 26 డిగ్రీల మధ్యనే నమోదయ్యే అవకాశం ఉందని అంచనా. రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కమ్ముకునే సూచనలు ఉన్న నేపథ్యంలో వాహనదారులు ఉదయం వేళల్లో అత్యంత అప్రమత్తంగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

### జాగ్రత్తగా ప్రయాణాలు..

చలి తీవ్రత పెరుగుతున్నందున వృద్ధులు, చిన్నపిల్లలు, శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణాలు చేసే వారు పొగమంచు ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో ప్రయాణించాల్సిందిగా వాతావరణ శాఖ కోరింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588